RNI NO:TELTEL/ 2023/89546




# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 470 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 9 జూలై 2025 | వెల : 4/-

# నాలుగు పార్టీలకు ఉపఎన్నిక పరీక్ష

- జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కాంగ్రెస్ కు అనివార్యంగా ఉండాలి
- లేకపోతే పార్టీ నాయకత్వంపై మరింత అసంతృప్తులు
- మాగంటి గోపీనాథ్ మరణంతో ఉప ఎన్నిక అనివార్యమయింది
- అయితే గతంలో సిట్టింగ్ శాసనసభ్యుడు మరణిస్తే ఉప ఎన్నికలో ఏకగ్రీవం కావడం సంప్రదాయంగా వస్తుంది

**హైదరాబాద్**

తెలంగాణ కాంగ్రెస్ కు నిజంగా ఇది అగ్ని పరీక్ష. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కాంగ్రెస్ కు అనివార్యంగా ఉండాలి. లేకపోతే పార్టీ నాయకత్వంపై అసంతృప్తులు మరింత పెరుగుతాయి. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక ఆరు నెలల్లోనే జరుగుతుంది. మాగంటి గోపీనాథ్ మరణంతో ఉప ఎన్నిక అనివార్యమయింది. అయితే గతంలో సిట్టింగ్ శాసనసభ్యుడు మరణిస్తే ఉప ఎన్నికలో ఏకగ్రీవం కావడం సంప్రదాయంగా వస్తుంది. కానీ కంటోన్మెంట్ ఉప ఎన్నిక తర్వాత అది తెలంగాణలో కనిపించడ లేదు. 2023లో బీఆర్ఎస్ నుంచి గెలిచిన లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఉప ఎన్నిక ఏకగ్రీవం కాలేదు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ లు పోటీ చేశాయి. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గణేశ్ విజయం సాధించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలోనూ మూడు పార్టీలూ పోటీ చేయడం ఖాయంగా కనిపిస్తుంది. బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం కాబట్టి ఎటూ ఆ పార్టీ తమ అభ్యర్థిని బరిలో దింపుతుంది. అలాగే బీజేపీ కూడా ఖచ్చితంగా తన పార్టీ నుంచి అభ్యర్థిని పోటీకి దింపుతుంది. ఇక కాంగ్రెస్ కూడా అధికారంలో ఉండటంతో ఖచ్చితంగా తన అభ్యర్థిని గెలిపించుకునే దిశగా ప్రయత్నిస్తుంది. అయితే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సంపన్నులు ఎక్కువగా ఉన్నట్లే పేద, మధ్య తరగతి ప్రజలు కూడా ఎక్కువగా ఉన్నారు. అందుకే ఈ నియోజకవర్గంలో గెలుపోటములను అంచనా వేయలేం. ఎందుకంటే రాష్ట్రంలో పరిస్థితులను బట్టి ఈ నియోజకవర్గ ప్రజలు వెళ్లే అవకాశాలున్నాయి.కొనసాగుతున్న సహాయక చర్యలు మైనారిటీలూ ఎక్కువే... జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో మైనారిటీల సంఖ్య కూడా ఎక్కువగా ఉంది. ఇక్కడ మైనారిటీ వర్గాలే కాకుండా ఉన్నతస్థాయి వర్గాల ప్రజలు కూడా అధికంగానే ఉండటం, కమ్మ, రెడ్డి సామాజికవర్గాలతో పాటు మిగిలిన కులాల వారు కూడా అధికంగా ఉండటంతో కాంగ్రెస్ తమకుకు అనుకూలం ఉంటుందని భావిస్తున్నారు. మరొక వైపు ప్రస్తుతం ఎంఐఎం కాంగ్రెస్ కు పరోక్షంగా మిత్రపక్షంగా ఉంది. ఎంఐఎం సహకారం కనుక కాంగ్రెస్ నేరుగా తీసుకుంటే ఇక్కడ గెలుపు కాంగ్రెస్ కు నల్లేరు మీద నడకే అవుతుంది. - మిగతా3లో



## డ్రీమ్‌లైనర్లు భద్రమే..

- 1000కి పైగా విమానాలున్నాయ్:
- ఆ ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది
- అధికారిక దర్యాప్తు నివేదిక కోసం వేచిచూస్తున్నాం
- ప్రమాద ఘటనపై ఎయిరిండియా

# ఢిల్లీలో సీఎం రేవంత్ బిజీ బిజీ

- తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలి
- కేంద్రమంత్రికి వినతి పత్రం
- ఉమ్మడి మెదక్ జిల్లాలోని జహీరాబాద్ ఇండస్ట్రీయల్ స్మార్ట్ సిటీ అభివృద్ధికి సహకరించాలి
- హైదరాబాద్ - బెంగళూరు ఏరో డిఫెన్స్ కారిడార్ మంజూరు చేయాలి



**న్యూఢిల్లీ**

న్యూఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ వరుసగా భేటీ అవుతున్నారు. అందులోభాగంగా మంగళవారం కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని ఆయనకు సీఎం వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని జహీరాబాద్ ఇండస్ట్రీయల్ స్మార్ట్ సిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అందులోభాగంగా జాతీయ - మిగతా3లో

# లెక్కలతో సహా వస్తాం.. శాసనసభలో తేల్చుకుందాం

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- ప్రజల పట్ల ఏ మాత్రం నిబద్ధత ఉన్నా మాజీ సీఎం కేసీఆర్ శాసనసభకు రావాలి
- ఒక పెద్ద మనిషి హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ కి వచ్చి సవాళ్లు చేస్తున్నారు
- ముఖ్యమంత్రి చెప్పింది ఏంటి...! నీకు అర్థం అయ్యింది ఏంటి..?,



**మహబూబాబాద్**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన సవాళ్లపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఘాటుగా స్పందించారు. తాము చేసిన సవాల్‌కు సిద్ధమేనని, కాకపోతే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ శాసనసభకు వచ్చి చర్చకు సిద్ధంగా కావాలన్నారు. ప్రజల పట్ల ఏ మాత్రం నిబద్ధత ఉన్నా మాజీ సీఎం కేసీఆర్ శాసనసభకు రావాలని, తాము కూడా లెక్కలతో సహా వస్తామని, శాసనసభలోనే తేల్చుకుందామన్నారు మల్లు. ఈ మేరకు మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ' ఒక పెద్ద మనిషి హైదరాబాదులోని సోమాజిగూడ - మిగతా3లో



## సీఎంగా డీకే శివకుమార్?

- వందమంది ఎమ్మెల్యేల మద్దతు
- రాష్ట్రంలో ఎక్కువ శాతం మంది ఎమ్మెల్యేలు డీకేఎస్ వెంట ఉన్నారు
- రాష్ట్రంలో సీఎం, డిప్యూటీ సీఎం పదవుల్లో పెనుమార్పులు చోటు చేసుకోనున్నాయనే ఊహాగానాలు

## బస్తర్‌లో మందుపాతర పేలుడు..



## బోనాల జాతర శాంతియుతంగా జరిగేలా చర్యలు

- జాతర ఉత్సవాలు శాంతియుతంగా కొనసాగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- అధికారులు ఒక ప్రణాళికతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్



## పురుషులకూ ఉచిత బస్సు ప్రయాణం?

- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తరహాలోనే
- చర్చనీయంగా సీఎం సలహాదారు బసవరాజ రాయరెడ్డి వ్యాఖ్యలు
- రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తోంది.

# సవాల్ విసిరి తప్పించుకున్నవెందుకు?

- సీఎం రేవంత్‌ను సూటిగా ప్రశ్నించిన కేటీఆర్
- సీఎం రాకుంటే మంత్రులు వచ్చినా చర్చకు సిద్ధం
- ఇప్పుడు కాకుంటే ఇంకెప్పుడైనా రెడీ
- అసెంబ్లీకైనా వస్తం..కానీ మైక్ కట్ చేయద్దు
- ముఖ్యమంత్రి ఒప్పుకొంటే ఆయన చాలెంజ్‌ను స్వీకరిస్తాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



# డ్రీమ్‌లైనర్లు భద్రమే..

**ఇంటర్నెట్‌డెస్క్:** అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనతో దేశం మొత్తం దిగ్భ్రాంతికి గురైన సంగతి తెలిసిందే. ఆ రోజు కుప్పకూలిన విమానం బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్ మోడల్ సురక్షితమైనదేనని ఎయిరిండియా వెల్లడించింది. ఆ మోడల్‌కు చెందినవి వెయ్యికిపైగా విమానాలు నడుస్తున్నాయని పేర్కొంది. విమాన ప్రమాదం నేపథ్యంలో పార్లమెంటరీ ప్యానెల్ ముందు ఎయిరిండియా ప్రతినిధులు హాజరై ఈ విషయాలు వెల్లడించారు. ఆ ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, అధికారిక దర్యాప్తు నివేదిక కోసం వేచిచూస్తున్నామని చెప్పారు.

ఈ మీటింగ్‌కు ఎయిరిండియా సీఈఓ విల్సన్ క్యాంప్‌బెల్, పౌరవిమానయాన శాఖ, డీజీసీఏ, ఎయిర్‌పోర్ట్స్ ఎకనామిక్ రెగ్యులేటరీ అథారిటీ, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్‌కు చెందిన ఉన్నతాధికారులు, ఇండిగో, ఆకాశ సీనియర్ అధికారులు హాజరయ్యారు. భద్రతా పరమైన విధానాల గురించి ఈ సమావేశంలో ఎంపీలు ప్రశ్నలు వేశారని సమాచారం. ఇటీవల వెలుగుచూసిన లోపాలను ఎత్తిచూపారని, తక్షణ ఆడిట్ నిర్వహించాలని డిమాండ్ చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. పహల్గాం ఉగ్రదాడి తర్వాత విమాన ఛార్జీలు పెరగడాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారని, వ్యవస్థల వైఫల్యానికి నిదర్శనంగా ఎత్తిచూపారని వెల్లడించాయి. విదేశీ విమానయాన నిపుణులు దర్యాప్తులో పాల్గొన్నారా..? అని ప్రశ్నించినట్లు తెలుస్తోంది.



అహ్మదాబాద్ నుంచి జూన్ 12న లండన్ బయలుదేరిన ఎయిరిండియా డ్రీమ్‌లైనర్ విమానం.. టేకాఫ్ అయిన కొన్ని క్షణాల్లోనే కుప్పకూలిపోయింది. ఘటన సమయంలో విమానంలో 242 మంది ఉండగా.. ఒకేఒక్క వ్యక్తి మాత్రం ప్రాణాలతో బయటపడ్డారు. మిగతా 241 మంది మృతి చెందారు. ఇక, ఈ విమానం మెడికల్ కాలేజీ హాస్టల్‌పై పడటంతో అందులోని పలువురు మృతి చెందారు. మొత్తంగా ఈ దుర్ఘటనలో మృతుల సంఖ్య 260కు పైనే ఉన్నట్లు గుజరాత్ ప్రభుత్వం వెల్లడించింది. ఈ ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ప్రమాదంపై ఇప్పటివరకు జరిపిన విశ్లేషణ, దర్యాప్తు ఆధారంగా ఏఏఐబీ ప్రాథమిక నివేదిక రూపొందించింది. దాన్ని మంగళవారం కేంద్ర పౌరవిమాన మంత్రిత్వశాఖతో పాటు సంబంధిత ఇతర అధికారులకు సమర్పించినట్లు ప్రభుత్వ ఉన్నతస్థాయి వర్గాలు వెల్లడించాయి. విమాన డేటా, చివరి నిమిషంలో సిబ్బంది చర్యలు, వాతావరణ పరిస్థితులు తదితర అంశాలతో ఈ ప్రాథమిక నివేదిక రూపొందించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతానికి ఈ నివేదికను అధికారులు బయటపెట్టలేదు. ఈ వారాంతంలో విడుదల చేసే అవకాశమున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి.

# సీఎంగా డీకే శివకుమార్?

బెంగళూరు: కర్ణాటక కాంగ్రెస్ రాజకీయం రసకందాయంలో పడింది. డిప్యూటీ సీఎంగా ఉన్న డీకే శివకుమార్‌ను సీఎంను చేయాలంటూ అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బాంబు పేల్చారు. రాష్ట్రంలో ఎక్కువ శాతం మంది ఎమ్మెల్యేలు డీకేఎస్ వెంట ఉన్నారంటూ పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేసిన వ్యాఖ్యలు చర్చాంశనీయంగా మారాయి. ఈ క్రమంలో డీకేఎస్ సైతం హస్తినలో పర్యటించడం.. రాష్ట్రంలో సీఎం, డిప్యూటీ సీఎం పదవుల్లో పెనుమార్పులు చోటు చేసుకోనున్నాయనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఎందుకంటే?

2023లో కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సిద్ధరామయ్యకు సీఎం పదవి, డీకేఎస్‌కు డిప్యూటీ సీఎం పదవి కట్టబెట్టింది. ఆ సమయంలో పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయంపై డీకేఎస్ వర్గం అంతర్గతంగా అసంతృప్తిని వ్యక్తం చేసింది. పైకి మాత్రం సిద్ధరామయ్య 2.5 సంవత్సరాలు, తర్వాత డీకే శివకుమార్ సీఎం అయ్యేలా ఒప్పందాలు జరిగాయంటూ ప్రచారం చేసింది. ఇప్పుడు ఆ 2.5 సంవత్సరాల గడువు సెప్టెంబర్‌లో ముగియనుండటంతో, డీకే శివకుమార్ మద్దతు దారులు మళ్లీ ఈ అంశాన్ని తెరపైకి తెచ్చారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే సీపీ యోగేశ్వర్ మాట్లాడుతూ.. 'అవును, చాలా మంది ఎమ్మెల్యేలు డీకే శివకుమార్‌ను సీఎం చేయాలని కోరుతున్నారు. మా జిల్లా ప్రజలు కూడా అదే అభిప్రాయంతో ఉన్నారు' అని చెప్పారు. మరో ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ మరో అడుగు ముందుకు వేసి రాష్ట్రంలోని 100 మందికి పైగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డీకే శివకుమార్‌కు మద్దతుగా ఉన్నారు అని పునరుద్ఘాటించారు.




**ప్రతి ఒక్కరికీ ఆశ ఉండొచ్చు**

కర్ణాటక రాజకీయంపై ఇప్పటికే ఆ పార్టీ అధికార ప్రతినిధి రణదీప్ సూర్జేవాలా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతి ఒక్కరికీ ఆశ ఉండొచ్చు. కానీ పార్టీ నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు . గతంలో ఇదే వివాదాన్ని పరిష్కరించేందుకు పార్టీ అధిష్టానం రణదీప్ సూర్జేవాలాను మధ్యవర్తిగా వ్యవహరించారు.

**అధిష్టానం నిర్ణయమే శిరోధార్యం**

మరోవైపు తనని సీఎంను చేయాలంటూ పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేస్తున్న డిమాండ్లపై డీకే శివకుమార్ స్పందించారు. నా కోసం మాట్లాడమని నేను ఎవరికీ చెప్పలేదు. పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా నాకు అది శిరోధార్యమని స్పష్టం చేశారు. పార్టీ అధిష్టానం మాత్రం సిద్ధరామయ్యను మార్చే ఉద్దేశం లేదని అధికారికంగా ఆయనను మార్చే ఉద్దేశం లేదని స్పష్టం చేసింది. సిద్ధరామయ్యను కొనసాగించాలనే వైఖరిలోనే ఉంది. కానీ డీకే శివకుమార్ వర్గం నుంచి వచ్చే ఒత్తిడి, ఎమ్మెల్యేల మద్దతు,2028 ఎన్నికల దృష్ట్యా పార్టీ తన నిర్ణయాన్ని మార్చుకుంటుందేమోనని డీకే వర్గం భావిస్తోంది. మరి ముందుముందు ఏమవుతుందో చూడాలి మరి

# కలెక్టరేట్ లో జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన కలెక్టర్

**కామారెడ్డి,జూలై08(సూర్య రేఖ)** జుక్కల్ లో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆదేశించిన వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లా అధికారులతో జుక్కల్ లో రాష్ట్ర మంత్రి నిర్వహించిన సమీక్ష సమావేశంలో వివిధ అంశాలపై ఆదేశాలను జారీ చేశారని,వాటిని ఆయా శాఖల ద్వారా 15 రోజుల్లోగా కార్యాచరణలోకి తీసుకురావాలని అన్నారు.నిరంతరాయ విద్యుత్ సరఫరా కొరకు జిల్లాలో అదనంగా అవసరమైన సబ్ స్టేషన్ల మంజూరి కొరకు ఎస్పీడీసీఎల్ ఉన్నతాధికారులకు ప్రతిపాదన పంపాలని జిల్లా విద్యుత్ శాఖ అధికారిని ఆదేశించారు.జుక్కల్ నియోజకవర్గంలో ఎక్కడ త్రాగునీటి సమస్య రాకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన అదనపు త్రాగునీటి వనరుల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇని ఆదేశించారు.అటవీ ప్రాంతాలగుండా మిషన్ భగీరథ త్రాగునీటి పైప్ లైన్ వేసేందుకు అటవీ శాఖ,ఆర్డబ్ల్యూఎస్ అధికారులు అటవీ చట్టాల ప్రకారం చర్యలు ఆదేశించారు.జుక్కల్ కమిటీ హెల్త్ సెంటర్ లో ప్రజల ఆరోగ్య సౌకర్యాలను మరింత మెరుగుపరిచేందుకు వంద పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేసేందుకు,ట్రామా కేర్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా అటవీ భూములలో 159 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని,ఆయా గ్రామాల్లోకి గ్రామసభలు నిర్వహించి ఆర్.ఓ.ఎఫ్.ఆర్ చట్టాల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్,జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారిని ఆదేశించారు.పెద్దకొడ్పగల్,పిట్లం మండలాలలో అధికారులు జొన్న పంట వివరాలను వాస్తవానికి విరుద్ధంగా నమోదు చేశారని,తద్వారా ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అవుతాయని ఆరోపణలు వస్తున్నందున,దానిపై విచారణ చేసి తగు చర్యలు



తీసుకోవాల్సిందిగా జిల్లా వ్యవసాయశాఖ అధికారిని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి నికిత,జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్,జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్,జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్,పిడి హౌసింగ్ విజయ్ పాల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చంద్రశేఖర్ డిటిడిఓ సతీష్ యాదవ్,జిల్లా విద్యుత్ శాఖ అధికారి శ్రవణ్ కుమార్,ఇఇ ఆర్డబ్ల్యూఎస్ రమేష్ మిషన్ భగీరథ ఈఈ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బస్తర్‌లో మందుపాతర పేలుడు..

### ఇద్దరు సీఆర్‌పీఎఫ్ జవాన్‌లకు తీవ్ర గాయాలు




మందుపాతర పేలి ఇద్దరు సీఆర్‌పీఎఫ్ జవాన్‌లు తీవ్ర గాయాలపాలైన ఘటన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బస్తర్ డివిజన్ లోని బీజాపూర్ జిల్లాలో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. ప్రస్తుతం గాయపడిన ఇద్దరు జవాన్‌ల పరిస్థితి విషమంగా ఉందని బీజాపూర్ ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపారు. సీఆర్‌పీఎఫ్ జవాన్‌లు రోడ్డు ఓపెనింగ్ కార్యక్రమానికి భద్రత కోసం వెళ్లిన సమయంలో మావోయిస్టులు పాతిపెట్టిన మందుపాతర పేలింది. పేలుడు అనంతరం మావోయిస్టులకు, జవాన్‌లకు మధ్య కాల్పులు కూడా చోటుచేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ముర్దొండ సెక్యూరిటీ క్యాంపు దగ్గరలోని ఆవపల్లి పోలీస్‌స్టేషన్ సమీపంలోగల తిమాపూర్-ముర్దొండ రోడ్డుపై ఈ ఘటన చోటుచేసుకుంది. గాయపడిన జవాన్‌లు ప్రస్తుతం రాయ్‌పూర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ముందుగా స్థానిక ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స చేయించి, అనంతరం మెరుగైన చికిత్స కోసం రాయ్‌పూర్‌కు తరలించారు.

## పురుషులకూ ఉచిత బస్సు ప్రయాణం?

**కర్ణాటక:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఐదు గ్యారెంటీలను ప్రకటించడంతో జనం కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పట్టి అధికారం కట్టబెట్టారు. అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం సిద్దరామయ్య శక్తియోజన కింద మహిళలకు రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తోంది. మూడేళ్లుగా ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో పురుషులు తాము కూడా ఓటు వేశామని, తామేం పాపం చేశామని చర్చించుకుంటున్న తరుణంలో ఈ విషయంపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ కూడా నడుస్తోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి, పురుషులపై అధిక టికెట్ ధరలను విధించినట్లు కూడా విమర్శలను ప్రభుత్వం ఎదుర్కొంటోంది.

**అభివృద్ధి పనులు అటకెక్కించారని విమర్శలు**

ప్రజాకర్షక హామీలు కల్పించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అభివృద్ధి పనులు చేయడం లేదని విమర్శలను కూడా మూటగట్టుకుంది. ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా తమ నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు జరగడం లేదని బహిరంగంగా విమర్శలు గుప్పిస్తున్నారు. గ్యారెంటీలను రద్దు చేస్తే అభివృద్ధి చేయవచ్చని కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు పేర్కొంటున్నారు. కాగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, యువ నిధి, గృహలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతి నెల రూ.2000 ఇచ్చేందుకు దాదాపు రూ.50 వేల కోట్ల బడ్జెట్ అవసరం అవుతోంది.

**బాంబు పేల్చిన బసవరాజ రాయరెడ్డి**

ఈ తరుణంలో సీఎం సలహాదారు బసవరాజ రాయరెడ్డి తాజాగా మరో బాంబు పేల్చారు. సోమవారం కొప్పళ జిల్లా యలబుర్గా తాలూకాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించినట్లుగానే పురుషులకు కూడా ఉచిత బస్సు ప్రయాణం కల్పించేందుకు సమాలోచన చేస్తోందన్నారు. ఈ విషయంలో సాధక బాధకాలను పరిశీలించి ఖచ్చితంగా అమలు చేస్తుందని పేర్కొనడం చర్చనీయాంశంగా మారింది. తమ ప్రభుత్వంలో నిధుల కొరత లేదని, గ్యారెంటీలను చక్కగా అమలు చేస్తున్నామని, గృహలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళలకు రూ.2 వేలు, ఉచిత బస్సు తదితర గ్యారెంటీల ద్వారా ప్రభుత్వం హామీలు అమలు చేసిందని, పురుషులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఖ

## నీతీశ్ ఎన్నికల వ్యూహం..

## మహిళలకు 35 శాతం రిజర్వేషన్



ఇంటర్నెట్‌డెస్క్: బిహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది చివర్లో జరగనున్నాయి. ఈనేపథ్యంలో రాజకీయ పార్టీలు తమ వ్యూహాలకు పదునుపెడుతున్నాయి. ప్రజాకర్షక నిర్ణయాలు ప్రకటించడంలో పోటీ పడుతున్నాయి. తాజాగా బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్ అలాంటి ప్రకటనే చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చారు. బిహార్‌లో శాశ్వత నివాసితులుగా ఉన్న మహిళలకు ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో భాగంగా ప్రతి విభాగంలోని అన్ని పోస్టులకు ఆ ప్రత్యేక రిజర్వేషన్ వర్తిస్తుందని సీఎం చెప్పారు. దీనివల్ల ప్రభుత్వ సర్వీసుల్లో స్త్రీల ప్రాతినిధ్యాన్ని పెంచడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. పట్నాలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. మహిళా ఓటర్ల కోసం రిజర్వేషన్ ప్రకటించగా.. యువత కోసం బిహార్ యూత్ కమిషన్‌ను ఏర్పాటుచేస్తామని వెల్లడించారు. దీనికింద యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, శిక్షణ ఇస్తామని వెల్లడించారు. వారి సంక్షేమం, ఉన్నతికి సంబంధించిన అంశాలపై కమిషన్ సలహాలు ఇవ్వొచ్చు. అలాగే మెరుగైన విద్య, ఉపాధి అవకాశాల విషయంలో ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేసుకోనుంది.

**మా మద్దతు ఆర్జేడీకే: అఖిలేశ్ యాదవ్**

ఇదిలాఉంటే.. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో అధికారపక్షమైన ఎన్డీయే, ప్రతిపక్ష మహాగట్ బంధన్ సీట్ల పంపిణీకి సిద్ధమవుతున్నాయి. ఈమేరకు మిత్రపక్షాల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ప్రధాన కూటముల్లోనూ అంతర్గత విభేదాలను అధిగమించడానికి గతేడాది లోక్‌సభ ఎన్నికల ప్రాతిపాదికన సీట్ల పంపకం చేసుకోవాలని నిర్ణయించుకున్నాయి. మరోవైపు.. విపక్ష కూటమి మహాగట్ బంధన్ సీట్ల పంపిణీపై ఇప్పటికే పలు సమావేశాలు నిర్వహించింది. దీనికి అన్ని పార్టీల ముఖ్య నేతలు హాజరయ్యారు. కొన్ని పార్టీలు తమకు ఎక్కువ సీట్లు కావాలని డిమాండ్ చేస్తున్నాయి. అన్ని పార్టీలు తాము పోటీ చేయాలనుకొంటున్న సీట్ల జాబితా ఇవ్వాలని ఆర్జేడీ నాయకుడు తేజస్వీయాదవ్ మిత్రపక్షాలను కోరారు. ఈ ఏడాది అక్టోబర్, నవంబర్ నెలల్లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది.

## సోషల్ మీడియాలో

## దేశ వ్యతిరేక పోస్టులపై ఎన్ఐఏ నజర్

**ఇంటర్నెట్ డెస్క్:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత సోషల్ మీడియాలో దేశ వ్యతిరేక పోస్టులు పెట్టే వారిపై జాతీయ దర్యాప్తు సంస్థ (%చీ×ూ%) పలు చర్యలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. ఇందులోభాగంగా ఖలిస్థానీ వేర్పాటువాది గురుపత్వంత్ సింగ్ పన్నూ, గ్యాంగ్‌స్టర్ గోల్డీ బార్ వంటి వీడియోల పైనా నిషేధం విధించింది. దేశవ్యాప్తంగా సోషల్ మీడియాలో ఇలాంటి కంటెంట్‌ను కట్టడి చేసే విషయంపై దృష్టిసారించిన ఎన్ఐఏ.. తాజాగా ఇతర ఏజెన్సీలతో కలిసి ఖలిస్థానీ, దేశ వ్యతిరేక పోస్టులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు యోచిస్తున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. రెచ్చగొట్టే ధోరణిలో ఉండే పోస్టులను కట్టడి చేసేందుకు దర్యాప్తు సంస్థ సరికొత్త వ్యూహం పన్నుతున్నట్లు తెలుస్తోంది. అధికారిక వర్గాల ప్రకారం.. సోషల్ మీడియాలో దేశ వ్యతిరేక కంటెంట్‌ను కట్టడి చేసే ప్రణాళికలో భాగంగా కొత్త చట్టం రూపొందించి.. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లకు వాటి బాధ్యతల గురించి అధికారికంగా తెలియజేస్తారు. సంబంధిత మీడియాల్లో దేశ వ్యతిరేక పోస్టులపై ఆయా సంస్థలు తీసుకుంటున్న చర్యలపై ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు సమాచారం అందించాల్సి ఉంటుంది. విదేశాలలో ఉన్నవారు పెట్టిన పోస్టుల పైనా అధికారులు చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది.

# సవాల్ విసిరి తప్పించుకున్నవెందుకు?



**హైదరాబాద్ :** 'సీఎం రేవంత్‌రెడ్డి..రైతు సమస్యలపై చర్చిద్దాం రమ్మంటే తొక ముడిచి తప్పించుకొని ఢిల్లీకి పారిపోయినవెందుకు? అయినా సవాల్ విసరడం.. బురదజల్లడం.. పారిపోవడం నీకు మొదటి నుంచి అలవాటే, నువ్వు రాకుంటే నీ మంత్రినైనా పంపు చర్చకు సిద్ధం..' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. మంగళవారం రైతు సమస్యలపై చర్చించేందుకు సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌కు వెళ్లే ముందు తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు.ముఖ్య మంత్రి ముచ్చటపడితే తాను చర్చకు సిద్ధమయ్యాయని కేటీఆర్ స్పష్టం చేశారు. గతంలో ఎన్నోసార్లు సవాల్ విసిరి తప్పించుకుపోయిన విషయాన్ని గుర్తుచేశారు. 'కొడంగల్‌లో ఒడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాల్ చేసి ఆరు నెలలు తిరగకముందే మల్కాజిగిరిలో ఎంపీగా పోటీ చేస్తివి..హైదరాబాద్ జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంట అంటివి..అందుకే నువ్వు మాట మీద నిలబడే మనిషిని కాదు కాబట్టే నీ కొరిక మేరకు కొడంగల్‌లోనైనా, కొండారెడ్డిపల్లిలోనైనా, నీ జూబ్లీహిల్స్ ప్యాలెస్లోనైనా.. అంబేద్కర్ చౌరస్తాలోనైనా, చివరికి అసెంబ్లీలోనైనా చర్చకు సిద్ధమని చెప్పినం.. కాదుపోదూ అంటే తటస్థ వేదిక అయినా ప్రెస్‌క్లబ్‌కు మేమే వస్తమని చెప్పినం.. జూలై 8న 11 గంటలకు రమ్మని అడిగినం.. వ్వు తప్పించుకపోతవని తెలుసు.. నీకు బేషజాలు తప్పా బేసిన్ల గురించి తెలియదని మూడు రోజుల టైమిచ్చినం.. అంటూ దెప్పిపొడిచారు. రేవంత్ సవాల్‌ను స్వీకరించి మొన్ననే ప్రెస్‌క్లబ్‌ను బుక్ చేశామని తెలిపారు. ఈ రోజూ సీఎం విసిరిన సవాల్‌ను స్వీకరించి కొడంగల్‌లో రైతుబంధు అందని 670 మంది రైతుల జాబితాతో సహా, రుణమాఫీ కానీ రైతుల వివరాలు, రానీ బోనస్, రైతు శ్రేయస్సుకు సంబంధించిన ప్రతి అంశంపై విస్తారంగా చర్చించేందుకు మా నాయకత్వం మొత్తం రైతు సమస్యలపై అధికారికంగా సమాచారం తీసుకొని ఈ రోజు ప్రెస్‌క్లబ్‌కు వెళ్తున్నామని స్పష్టం చేశారు.

**మంత్రులతోనైనా చర్చకు రెడీ..**

ముచ్చటపడి పిలిచిన ముఖ్యమంత్రి ఢిల్లీలో ఉన్నారని తెలిసిందన్నారు. ఒకవేళ ఆయన రాని పరిస్థితుల్లో ఉప ముఖ్యమంత్రో, వ్యవసాయ శాఖ మంత్రో, బాధ్యాతాయుతమైన మరో మంత్రి వస్తరని అనుకుంటున్నామన్నారు. అందుకే సోమాజిగూడ ప్రెస్క్లబ్‌కు బయల్దేరి వెళ్తున్నారన్నారు. 'మా కేం భేషజం లేదు.. ముఖ్యమంత్రే రావాలని లేదు.. ఆయన తరుపున ఉప ముఖ్యమంత్రి వచ్చినా, ఇంకో మంత్రి వచ్చినా వారితో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నం.. చర్చించి వివరాలన్నీ అందజేస్తాం' అని స్పష్టం చేశారు. రైతుల సబ్జెక్టే కాదు.. తెలంగాణ యువత, అశోక్‌నగర్‌లో చాయ్ అడ్డామీద రాహుల్‌గాంధీతో చెప్పించిన 2 లక్షల ఉద్యోగాలపై గానీ, ఆడబిడ్డలకు ఇస్తానన్న నెలకు రూ. 2500 హామీలపై తాము చర్చించేందుకు సిద్ధమా అని ముఖ్యమంత్రి అన్నారు.. ఆయన చెప్పినట్లు ఆ అంశాలపై చర్చించేందుకు సిద్ధమేనని తేల్చిచెప్పారు.

**ఈ రోజు కాకుంటే ఇంకే రోజైనా..**

ముఖ్యమంత్రి మాటమీద నిలబడి చర్చకు వస్తే మంచిదన్నారు. ఒకవేళ ఈ రోజు వీలుకాకుంటే మరోరోజైనా తాము వచ్చేందుకు రెడీగా ఉన్నామని కుండబద్ధలుకొట్టారు. మీరు చెప్పిన సమయం, తేదీ నాడే రెడీగా ఉంటామని స్పష్టం చేశారు. ఏనాడు చర్చకు వచ్చినా రైతులకు కాంగ్రెస్ చేసిన మోసాలను ఎండగట్టేందుకు సిద్ధంగా ఉన్నామని, మరోసారి సవాల్ విసురుతున్నామని పేర్కొన్నారు.

**అసెంబ్లీలోనైనా చర్చిద్దాం..**

మేం ప్రజల సమక్షంలో తటస్థ వేదికపై చర్చిద్దామంటున్నామని కేటీఆర్ పునరుద్ఘాటించారు. ఒకవేళ అసెంబ్లీలో చర్చ చేసేందుకు కూడా సిద్ధమేనని చెప్పారు. కానీ గతంలో ఫార్మాసిటీ, ఫార్మర్స్ సమస్యలు లేవనెత్తిన సందర్భాల్లో అధికారపక్షం తమ మైక్ కట్ చేయించదని, సీనియర్లు, మాజీ మంత్రులు మాట్లాడినా ఆరేడుసార్లు మైక్ కట్ చేసిన ఉదంతాలు ఉన్నాయని ఉదహరించారు. అయితే అసెంబ్లీలో చర్చించేందుకు ప్రభుత్వం ఏనాడు సుముఖంగా లేదన్నారు. గతంలో ఫార్ములా-ఈపై, ఫార్మర్స్ సమస్యలపై, ఫార్మాసిటీపై చర్చకు తాము ప్రతిపాదిస్తే తప్పించుకొన్నదని దుయ్యబట్టారు. అందుకే స్పీకర్‌ను ఇబ్బంది పెట్టవద్దని ఉద్దేశ్యంతో ప్రెస్‌క్లబ్‌లో చర్చించేందుకు సిద్ధమయ్యామని చెప్పారు. అయితే ఇప్పుడు అసెంబ్లీలో చర్చపెట్టి మైక్ కట్ చేయకుండా మాట్లాడే సమయం ఇస్తే, ముఖ్యమంత్రి మాటిస్తే చర్చించేందుకు రెడీగా ఉన్నాం..అయితే తమ ప్రతిపాదనలకు ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు.

చేతగాకుంటే తప్పుకొని కేసీఆర్‌కు అప్పజెప్పు..

అసెంబ్లీ సమావేశాలు నిర్వహించమని స్పీకర్‌కు కేసీఆర్ లేఖ రాయాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరడం వింతగా ఉన్నదని ఎద్దేవా చేశారు. 'మరీ కేసీఆరే అసెంబ్లీ పెట్టమని, కేసీఆరే ముందు చెప్పాలని, అన్ని నిర్ణయాలు ఆయననే చేయమంటే సీఎంగా రేవంత్‌రెడ్డి ఎందుకు? మీరు కదా ఆరు గ్యారెంటీలు, 420 హామీలిచ్చింది.. అమలు చేయాల్సిన బాధ్యతమీపైలేదా? అని ప్రశ్నించారు. ఒక వేళ పాలన చేయడానికి చేతగాకుంటే తప్పుకొని కేసీఆర్‌కు అప్పగిస్తే అప్పుడు ఏం జేయాలో అది చేసి చూపెడతామని స్పష్టం

# దైవం మానవ రూపేణ



**హైదరాబాద్:** దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో అభిమానుల ఆత్మీయ సమావేశం జరిగింది. మంగళవారం సాయంత్రం బుట్ట కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు రాజకీయ నేతలు, పలువురు న్యాయమూర్తులు, సీనియర్ జర్నలిస్టులు, రిటైర్డ్ ఉన్నతాధికారులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. దైవమే మానవ రూపేణ పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాట్లాడిన పలువురు వక్తలు.. వైఎస్సార్‌పై ప్రశంసలు కురిపించారు. ఆయనతో తమకు ఉన్న అనుభవాలను సభికులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్ స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు వై. ఈశ్వర్ ప్రసాద్‌రెడ్డి స్వాగతోపన్యాసం ఇచ్చారు. వేదికపైన ఉన్న పెద్దలకు, వైఎస్సార్ అభిమానులకు, వైఎస్సార్ ఆత్మీయులకు, మీడియా మిత్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసి.. కార్యక్రమాన్ని ప్రారంభించారు. 'ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది వైఎస్సార్ స్ఫూర్తి ఫౌండేషన్. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం ఏమిటంటే.. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న వైఎస్సార్ అభిమానుల్ని ఒక వేదికపైకి తీసుకురావడమే. ఆయనలో లక్షణాలను ఒక్కసారి గుర్తు చేసుకుని, ఆయన ఆశయాల్ని ప్రజలందరి దగ్గరకు తీసుకెళ్లి, ఆయన పేరు చిరస్థాయిలో ప్రజల గుండెల్లో ఉండేటట్లు చేయాలనే సంకల్పంతో ప్రారంభించబడిన సంస్థ ఇది.. ఆయన చనిపోయి 16 ఏళ్లు అయినప్పటికీ, ఆయన్ని గుర్తుచేసుకుని ఇంత మంది పెద్దలు, ఇంతమంది అభిమానులు వచ్చారంటే వైఎస్సార్ వ్యక్తిత్వమే కారణం. ఆయన మామూలు మనిషి కాదు.. దేవుని రూపంలో మనందరి ముందు తిరిగిన మహా మనిషి. ఎందుకు మహా మనిషంటే.. ఆయనతో దగ్గరగా పని చేసిన వాళ్లని కదిలిస్తే అది అర్థమవుతుంది. ఆయనతో నాకున్న ఒక అనుభవం పంచుకుంటాను.

**పేదలకు నేను ఉన్నాను అనే భరోసా ఇచ్చిన మహానేత**

1989 నుంచి 2009 సెప్టెంబర్ వరకూ ఆయనతో అతి దగ్గరగా నడిచిన వ్యక్తిని నేను. రోజూ ఆయన్ను కలవడానికి వందలాది మంది వచ్చేవారు. అందులో సామాన్యులు, వీఐపీలు కూడా ఉండేవారు. వీఐపీలు రూమ్‌లో ఉంటే.. సామాన్యులు గ్యాలరీలో ఉండేవారు. కానీ ముందు ఆయన సామాన్యులను కలిసి వారి సమస్యలు వినేవారు. అలా ఎందుకు చేసేవారంటే.. సామాన్యులు ఇక్కడ వరకూ రావడమే కష్టం. మరి అటువంటుది వాళ్లను ముందుగా కలవకపోతే.. వారికి వసతి దగ్గర నుంచి టికెట్ల వరకూ అన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. సమస్యలతో వచ్చిన వారిని మరిన్ని సమస్యల్లోకి నెట్టకూడదనేవారు వైఎస్సార్. అలా సామాన్యుల సమస్యలు వినడమే కాదు.. అది తాను పడుకునే టైమ్‌కు ఎంతవరకూ వచ్చిందనేది రిపోర్ట్ ఇవ్వాలని కిరణ్‌కుమార్‌రెడ్డిని ఆదేశించేవారు వైఎస్సార్. అలా అందులోంచి పుట్టుకొచ్చినవే ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్, వృద్ధులకు పెన్షన్లు అనే పథకాలు. రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ ఏదో చేయాలనే తపన వైఎస్సార్‌లో ఎప్పుడూ ఉండేది. ఏ రైతూ ఆత్మహత్య చేసుకోకూడదు అనే భరోసా ఇచ్చిన వ్యక్తి వైఎస్సార్' అని కొనియాడారు.

మాలాంటి వాళ్లను కూడా ఆయన అభిమానిగా మార్చుకున్నారు

సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ.. 'వైఎస్సార్‌తో ఆరంభంలో పెద్దగా పరిచయం లేదు. 1982లో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టినప్పుడు అందుకు సపోర్ట్ చేసిన వాళ్లలో నేనూ ఒకడిని. ఇక్కడ విశేషమేటంటే మాలాంటి వాళ్లను కూడా వైఎస్సార్ ఆయనవైపుకు తిప్పుకునేలా చేశారు. ఒకానొక సందర్భంలో ఆయన ?క్యాబినెట్ మీటింగ్ అయిన తర్వాత జర్నలిస్టులతో మాట్లాడారు. ఆ సమయంలో పోలవరం, పులిచింతల ప్రాజెక్టులు పూర్తి చేస్తారా?, అని అడిగితే.. ' చేసి చూపిస్తాం' అని ఒక ధృఢ సంకల్పంతో చెప్పిన మాట నన్ను ఆయనవైపుకు వెళ్లేలా చేసింది. ఆ రకంగానే పులిచెంతలను పూర్తి చేయడమే కాదు.. పోలవరానికి నిధులు తీసుకొచ్చి ఇంతవరకూ ఆ ప్రాజెక్టు రూపాంతరం చెందిందంటే అది వైఎస్సార్ ఘనతే' అని కొనియాడారు.

**వైఎస్సార్‌పై ఒక్కొక్కరి అనుభవంతో ఒక్కొక్క గ్రంథం రాయొచ్చు**

వైఎస్సార్ జయంతి వేడుకలకు హాజరైన సభికులని ఉద్దేశించి సీనియర్ జర్నలిస్టు దేవులపల్లి అమర్ మాట్లాడుతూ.. సభలో ఉన్న ఒక్కొక్కరు వైఎస్సార్ గురించి చెబితే ఒక్కో గ్రంథం రాయొచ్చని స్పష్టం చేశారు. ఈ మేరకు వైఎస్సార్‌తో ఉన్న తనకున్న అనుభవాన్ని దేవులపల్లి అమర్ పంచుకున్నారు. 'నేను ఈ వృత్తిలోకి వచ్చి 50 ఏళ్లు అయ్యింది. 1976లో ఈ వృత్తిలో అడుగుపెట్టా. 1978లో వైఎస్సార్ శాసనసభ్యునిగా మొదటిసారి ఎన్నికైనప్పటి నుంచి నాకు ఆయనతో పరిచయం ఉంది. అప్పట్లో బాగా దగ్గరగా లేకపోయినా, 1999లో ప్రతిపక్ష నాయకుడిగా వచ్చినదగ్గర్నుంచి నాకు అత్యంత సాన్నిహిత్యం ఏర్పడింది. వైఎస్సార్ దగ్గర్నుంచీ ప్రతి ఒక్కరూ నేర్చుకోవాల్సింది ఒక్కటి ఉంది. అది 'హ్యూమన్ ఫేస్'. మానవత్వం అనేది ఆయన దగ్గర్నుంచి నేర్చుకోవాల్సిన లక్షణం.

ఈరోజుల్లో రాజకీయ నాయకుల్లో బాగా లుప్తమైపోయినది కూడా అదే. రాజకీయ నాయకులకు ముఖ్యంగా ఉండాల్సిన మానవత్వం అనేది వైఎస్సార్ నుంచి రోజూ చూసేవాళ్లం. ఆయనకు మానవ్వతం ఉందనడానికి ఎన్నో ఉదాహరణలున్నాయి. ఒక అనుభవం చెబుతాను. ఒక కార్మికుడ్ని, ప్రింటింగ్ పేపర్‌లో వేస్ట్(రద్దు)ను వేరుకునే ఒక కార్మికుడ్ని ఒక సందర్భంలో వైఎస్సార్‌కు దగ్గరకు తీసుకుపోయా. ఆ కార్మికుడికి హార్ట్ ప్రాబ్లమ్ ఉంది. ఆ కార్మికుడి రిపోర్ట్‌లు చూసి వైఎస్సార్ రూ. 2 లక్షల మంజూరు చేశారు. రూ. 30 వేలు అడిగిన సందర్భంలో అది ఎక్కడ సరిపోద్ది అని రెండు లక్షలు మంజూరు చేశారు. దాన్ని కిరణ్‌కుమార్‌రెడ్డికి అప్పగించారు. అయితే ఆ మరుసటి రోజు కిరణ్‌కుమార్‌రెడ్డి అందుబాటులో లేకపోవడంతో డబ్బులు విషయంలో జాప్యం జరిగింది. అయితే ఆ కార్మికుడు ఆపై రెండు రోజులకు చనిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్.. ఆ కుటుంబం ఊహించనంత పరిహారం ఇచ్చారు. ఆ కార్మికుడు ఎవరో వైఎస్సార్‌కు తెలీదు. అయినా మానవత్వంతో ఉదారత చాటుకున్నారు' అని వైఎస్సార్‌తో తనకున్న ఒక అనుభవాన్ని షేర్ చేసుకున్నారు.

ఇలా అక్కడకు విచ్చేసిన పలువురు.. వైఎస్సార్‌తో ఉన్న ఆనాటి మరుపురాని అనభవాలను పంచుకున్నారు. ఈ వీడియో ద్వారా వారి పంచుకున్న అనుభవాలను అందిస్తున్నాం.

## ఢిల్లీలో సీఎం రేవంత్ బిజీ బిజీ..

-మొదటిపేజీ తరువాయి

పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు ట్రస్ట్ ఆమోదించిన రూ. 596. 61 కోట్లను త్వరగా విడుదల చేయాలని కేంద్ర మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీకి అవసరమైన నీటి సరఫరా, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలకు ఆర్థిక సహాయం అందించాలని అడిగారు. హైదరాబాద్ - వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా వరంగల్ విమానాశ్రయానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అభ్యర్థించారు. హైదరాబాద్ - బెంగళూరు ఏరో డిఫెన్స్ కారిడార్ మంజూరు చేయాలని కోరారు. అలాగే హైదరాబాద్ - విజయవాడ పారిశ్రామిక కారిడార్ ఫిజిబిలిటీని అధ్యయనం చేస్తున్నట్లు కేంద్ర మంత్రి దృష్టికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. ఆదిభట్లలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో ప్రత్యేక రక్షణ, ఏరోస్పేస్ పార్కును తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని.. ఈ నేపథ్యంలో హైదరాబాద్ - బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌ను ఏరో-డిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. పెట్టుబడులకు సిద్ధంగా ఉన్న వంద ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పిస్తామని.. వాటికి సైతం మోదీ ప్రభుత్వం మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పీయుష్ గోయెల్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

**సకాలంలో ఎరువులు సరఫరా చేయండి**
**జేపీ నడ్డాను కోరిన సీఎం రేవంత్**

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీ పర్యటన కొనసాగుతోంది. ఈ క్రమంలో కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో సీఎం భేటీ అయ్యారు. రాష్ట్రానికి సకాలంలో ఎరువులు సరఫరా చేయాలని కేంద్రమంత్రిని కోరారు. వానాకాలం పంటకు యూరియా అందలేదని జేపీ నడ్డా దృష్టికి తీసుకెళ్లారు. మరికొందరు కేంద్రమంత్రులను కూడా సీఎం రేవంత్‌రెడ్డి కలవనున్నారు.

## లెక్కలతో సహా వస్తాం.. శాసనసభలో తేల్చుకుందాం'

-మొదటిపేజీ తరువాయి

ప్రెస్ క్లబ్ కి వచ్చి సవాళ్లు చేస్తున్నారు. ముఖ్యమంత్రి చెప్పింది ఏంటి...! నీకు అర్థం అయ్యింది ఏంటి..?, ముఖ్యమంత్రి.. మాజీ ముఖ్యమంత్రిని రమ్మని సవాల్ విసిరితే ఆయన్ను రానివ్వడం లేదు. %జవీ% సవాల్ ను జీర్ణించుకోలేక పోతున్నారు. ప్రజలకు వాస్తవాలు తెలవాలి. కేసీఆర్‌ను రమ్మంటే ఆయన్ను రానివ్వకుండా ప్రెస్ క్లబ్ ఎవరో వచ్చి సవాళ్లు చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని ప్రెస్‌క్లబ్‌కు రమ్మంటావా?, ముఖ్యమంత్రి రేవంత్.. మాజీ ముఖ్యమంత్రిని చర్చకు రమ్మని స్పష్టంగా చెప్పారు.. ముఖ్యమంత్రికి ఏ బేసిన్ గురించి తెలియదు. మళ్ళీ ఛాలెంజ్ చేస్తున్నా.. గోదావరి.. కృష్ణా జలాలు.. బేసిన్ గురించి.. ప్రజలకు తెలియ జేయడానికి చర్చించడానికి సిద్ధం. అసెంబ్లీలో చర్చకు మాజీ ముఖ్యమంత్రి రావాలి' అని మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## బోనాల జాతర శాంతియుతంగా జరిగేలా చర్యలు

**హైదరాబాద్:** ఆషాఢ మాస బోనాల జాతర ఉత్సవాలు శాంతియుతంగా కొనసాగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ అంబర్‌పేట్‌లో బోనాల జాతర ఉత్సవాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. పోలీసు, రెవెన్యూ, దేవాదాయశాఖ, జీహెచ్ఎంసీ, అగ్నిమాపక, విద్యుత్తు, జలమండలి ఇతర విభాగాల అధికారులు ఒక ప్రణాళికతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. అంబర్‌పేట్‌లో నూతనంగా నిర్మించిన ఫ్లై ఓవర్, సర్వీస్ రోడ్లపై ఏర్పడిన గుంతలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జంట నగరాల్లో జరిగే బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం తరఫున మంత్రులు పట్టు వస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. దొంగతనాలు, శానిటైజేషన్, మహిళల భద్రత కోసం ప్రత్యేక బృందాల ఏర్పాటుకు మంత్రి ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నేత వి హనుమంతరావు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, పోలీసు ఉన్నతాధికారులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## నాలుగు పార్టీలకు ఉపఎన్నిక పరీక్ష

-మొదటిపేజీ తరువాయి

అదే సమయంలో ఎంఐఎం కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకునే వీలుంది. ఎంఐఎం గత ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ కు మద్దతుదారుగా ఉండటంతో ఆ ఓట్లు బీఆర్ఎస్ కు పోలయ్యాయి. ఇప్పుడు కాంగ్రెస్ కు సపోర్టుగా ఉండటంతో ఏం జరుగుతుందన్నది ఆసక్తికరంగా మారింది. బీజేపీని కూడా తక్కువగా అంచనా వేయడానికి లేదు. మోదీ ప్రభావంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కొంత పట్టు సంపాదించుకుంది. ఈ నేపథ్యంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఖచ్చితంగా జూబ్లీహిల్స్ గెలవాలని ఆదేశించి వెళ్లారు. అదే సమయంలో ప్రభుత్వ రెండేళ్ల పాలనకు ఇది రెఫరండంగా కూడా పార్టీ హైకమాండ్ చూసే అవకాశముంది. సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వ పనితీరును జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలతో బేరీజు వేసుకునేందుకు పార్టీ అధినాయకత్వానికి ఒక అవకాశం దొరుకుతుంది. అందుకే రాష్ట్ర నాయకత్వానికి అంటే ఇటు పీసీసీ చీఫ్, అటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక ఒకసవాల్ అని చెప్పక తప్పదు

## బండి ఇదేం భాష...


**వరంగల్ :** కేంద్ర మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం ముదిరింది. తన కుమారుడి దుస్తులపై విమర్శలు చేసిన కేటీఆర్ స్థాయి తన కుమారుడి కంటే తక్కువని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కేసీఆర్ కుటుంబం అవినీతి ఆరోపణలు నిరూపించాలని సవాల్ విసిరారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతిపై దాడులను సహించేది లేదని హెచ్చరించారు. బీజేపీ అధ్యక్షుడు రామచంద్ర రావు సైతం బీఆర్ఎస్ నేతల తీరును ఖండించారు. మీడియాకు రక్షణ కల్పించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.కేటీఆర్ స్థాయి నా కుమారుడి కంటే తక్కువ అంటూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ జిల్లా మేడిపల్లి మండలంలో పర్యటించిన మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. తన కుమారుడు ఖరీదైన దుస్తులు ధరించినందుకు బీఆర్ఎస్ పార్టీ విమర్శించడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. 'నా కొడుకు కాస్ట్లీ బట్టలు వేసుకుంటే కేటీఆర్ ఓర్వలేకపోయాడు. కేసీఆర్ కొడుకు నా కుమారుడితో కొట్లాడుతాడు. అదే అతని స్థాయి' అని మండిపడ్డారు. తమ పిల్లలు ఎవరూ ఖరీదైన దుస్తులు వేసుకోకూడదా.. బిచ్చగాళ్లలా తిరగాలా అంటూ సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్న వారిపై రెచ్చిపోయారు. 'మా పిల్లలు ఒక ఖరీదైన షర్ట్ వేసుకుంటే, బండి సంజయ్ వేల కోట్లు సంపాదించాడని ట్రోల్ చేస్తారు' అని ఆవేదన వ్యక్తం చేశారు.తాను ఇప్పుడిప్పుడే ఒక ఇల్లు కొన్నానని.. బీఆర్ఎస్, ముఖ్యంగా కేసీఆర్ కుటుంబం తనపై చేస్తున్న ఆరోపణలను రుజువు చేయాలని బండి సంజయ్ సవాల్ విసిరారు. 'కేసీఆర్ కొడుకును, అతని కుటుంబాన్ని సవాల్ చేస్తున్నా. మీ కుటుంబం అంతా రండి. మా కుటుంబంతో సహా వస్తాం. ఏ గుడికైనా పోదాం, బినామీలతో సహా ఆస్తులపై ప్రమాణం చేద్దాం' అని ఆయన కేటీఆర్‌కు నేరుగా సవాల్ విసిరారు.కేసీఆర్ గుండాయిజం తెలంగాణలో నడవదని, నడవనివ్వమని బండి సంజయ్ తీవ్రంగా హెచ్చరించారు. ఇటీవల ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థలపై బీఆర్ఎస్ శ్రేణులు దాడులు చేయబోతున్నట్లు వచ్చిన వార్తలపై ఆయన స్పందించారు. 'ఏబీఎన్ మీద దాడి చేస్తామని బాహాటంగా చెబుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుండటం సిగ్గుచేటు. తెలంగాణలో ఇకపై ఏ మీడియాపైన దాడి జరిగినా దానికి ప్రతిదాడి తప్పదు' అని బండి సంజయ్ వార్నింగ్ ఇచ్చారు. తెలంగాణ సమాజం ఇలాంటి ఊకదంపుడు హెచ్చరికలకు, దాడులకు భయపడదని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి, మీడియాకు అండగా నిలబడటానికి బీజేపీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆయన తెలియజేశారు.బండి సంజయ్ ఈ సందర్భంగా.. కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎంఐఎం తో కలిసి ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని ఆయన ఘాటుగా విమర్శించారు.

# సంపాదకీయం

## దేశాన్ని మింగుతున్న మత్తు విపత్తు

గంజాయి అనే మత్తు పదార్థం ఈ కాలంలో దేశాన్ని మానవీయ విపత్తుగా ముప్పతిప్పలు పెడుతోంది. గ్రామీణం గానీ, పట్టణం గానీ, పాఠశాలలైనా, కళాశాలలైనా, యువతీ యువకులైనా ... తేడా లేకుండా ఈ మత్తు మహమ్మారి వేగంగా విస్తరిస్తోంది. ఇది కేవలం ఒక మానసిక వ్యసనం కాదు. శారీరక ఆరోగ్యాన్ని, కుటుంబ పరిమితిని, సామాజిక సమతుల్యతను, ఆర్థిక స్థిరత్వాన్ని నాశనం చేసే భయంకరమైన వ్యాధిగా రూపుదిద్దుకుంది. గంజాయి అనేది "గంజి మొక్క" నుండి వచ్చే మత్తు పదార్థం. దీనిలో ప్రధానంగా ఉండే క్రియాశీల పదార్థం టెట్రా హైడ్రో. కానబినాల్, ఇది మెదడులోని స్వభావాన్ని ప్రభావితం చేస్తూ తాత్కాలిక ఆనందానుభూతిని కలిగించ గలదు. అయితే దీర్ఘకాల వాడకం వల్ల మానసిక అస్థిరత, భ్రమలు, నిస్పృహ, బహుళ వ్యక్తిత్వ లక్షణాలు, ఆందోళన, విపరీత భావోద్వేగాలు తలెత్తుతాయి. ఆరోగ్యపరంగా ఊపిరితిత్తుల సమస్యలు, గుండె వేగం పెరగడం, జీర్ణక్రియ మందగించడం వంటి శారీరక దుష్ప్రభావాలు కలుగుతాయి. 2021లో అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ రూపొందించిన డ్రగ్ వినియోగంపై జాతీయ సర్వే ప్రకారం దేశంలో సుమారు 3.1 కోట్ల మంది కనీసం ఒక్కసారి గంజాయి వాడినట్లు తేలింది. ఇందులో దాదాపు 70 లక్షల మంది గంజాయికి బానిసలుగా మారిన వారే. పట్టణాల్లో మాత్రమే కాదు, గ్రామీణ ప్రాంతాల్లో కూడా గంజాయి వినియోగం వేగంగా పెరుగుతోంది. ముఖ్యంగా 15 నుండి 35 ఏళ్ల మధ్య వయస్సు కల యువత దీనికి బలవుతున్నారు. గంజాయి వినియోగానికి ప్రధాన కారణాలలో ఒకటి – సులభ లభ్యత. దేశంలోని ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌ల ఏజెన్సీ ప్రాంతాలలో విస్తృతంగా సాగవుతోంది. అక్కడినుండి ఇది దేశ వ్యాప్తంగా అక్రమంగా రవాణా అవుతోంది. ముంబయి, ఢిల్లీ, హైదరాబాద్, బెంగళూరు వంటి మెట్రో నగరాల్లో కళాశాలలు, పబ్‌లు, పార్టీలు గంజాయి విక్రయాలకు కేంద్రాలుగా మారిపోయాయి. యువతలో స్నేహితుల ఒత్తిడి, సరదా ప్రయోగం అనే పేరుతో మొదలై, వ్యసనంగా మారుతోంది. నిరుద్యోగం, కుటుంబ కలహాలు, ప్రేమ విఫలాలు వంటి మానసిక ఒత్తిళ్లు కూడా గంజాయి వైపు నెట్టేస్తున్నాయి. అంతేకాదు, "గంజాయి హానికరం కాదు", "ఇది ఆయుర్వేద మందు" అనే తప్పుడు ప్రచారాలు కూడా యువతను ఈ మత్తులోకి తొక్కిస్తున్నారు. ఈ మత్తు పదార్థం ప్రభావం కేవలం వ్యక్తిగత స్థాయిలో కాకుండా కుటుంబానికి, సమాజానికి తీవ్రంగా విస్తరిస్తోంది. గంజాయి వాడకం వల్ల పాఠశాల విద్యార్థులలో చదువుపై ఆసక్తి తగ్గిపోతోంది. తరచుగా గైర్హాజరు అవుతూ చివరికి చదువు మానేస్తున్నారు. జ్ఞాపకశక్తి తగ్గిపోవడం, ఏకాగ్రత కోల్పోవడం, మానసిక స్థిరత్వం కోల్పోవడం వలన ఉద్యోగ అవకాశాలపై కూడా తీవ్ర ప్రభావం పడుతోంది. నేరాల శాతం పెరుగుతోంది. గంజాయి కొనుగోలుకు డబ్బుల కోసం దొంగతనాలు, దాడులు వంటి నేరాలకు పాల్పడే అవకాశాలు కూడా పెరిగాయి. డ్రగ్ ఆధారిత నేరాల శాతం గత ఐదేళ్లలో 32 శాతం మేర పెరిగిందన్నది ప్రభుత్వ గణాంకాలే చెబుతున్న నిజం. ఇటు తెలంగాణలో 2023లో మాత్రమే గంజాయి అక్రమ రవాణా కేసులు 850కి పైగా నమోదయ్యాయి. హైదరాబాదు, రంగారెడ్డి ప్రాంతాల్లోనే దాదాపు 220 కేసులు చోటుచేసుకున్నాయి. ఆంధ్ర ప్రదేశ్‌లోని విశాఖ, అల్లూరి సీతారామరాజు, పాడేరు, ముంపు ప్రాంతాల్లో గంజాయి సాగు కొనసాగుతూనే ఉంది. ఏజెన్సీ ప్రాంతాల్లో సుమారు 1,500 ఎకరాల గంజాయి సాగు గుర్తించబడి నాశనం చేయబడినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్ని ఎదుర్కొనటానికి కేంద్ర ప్రభుత్వం 1985లో మాదక ద్రవ్యాలు మరియు మానసిక ప్రభావ పదార్థాల చట్టాన్ని తీసుకువచ్చింది. దీని ప్రకారం గంజాయి సాగు, నిల్వ, రవాణా, విక్రయం, వినియోగం నేరంగా పరిగణించ బడుతుంది. కేంద్ర స్థాయిలో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, రాష్ట్రాల్లో పోలీసు శాఖలు, ఎక్సైజ్ శాఖలు గంజాయి వ్యాపారాన్ని అరికట్టేందుకు కృషి చేస్తున్నాయి. డ్రోన్‌ల ద్వారా పర్యవేక్షణ, సరిహద్దుల్లో తనిఖీలు, రహస్య సమాచార మాధ్యమాల ద్వారా గంజాయి వాణిజ్యాన్ని గుర్తించి నిర్వీర్యం చేస్తున్నారు. పాఠశాల స్థాయిలో అవగాహన సదస్సులు, కళాశాలల వద్ద డ్రగ్ నిరోధ శిబిరాలు నిర్వహించడం మొదలు పెట్టారు. 2025 నాటికి మత్తు పదార్థాల వినియోగాన్ని 50 శాతం తగ్గించాలన్న లక్ష్యంతో కేంద్రం "దేశీయ మత్తు నియంత్రణ చర్యల కార్యాచరణ పథకం"ను చేపట్టింది. ఇందులో అవగాహన కార్యక్రమాలు, పునరావాస కేంద్రాల ఏర్పాటు, మానసిక చికిత్సలు, కుటుంబాల సహకారం వంటి అంశాలను మేళవించారు. కొన్ని రాష్ట్రాలు పాఠశాలల పాఠ్యాంశాలలో డ్రగ్స్ హానిపై ప్రత్యేక అధ్యాయాలు ప్రవేశ పెట్టాయి. అయితే ఈ చర్యలు సరిపోవు. సమాజం మొత్తం దీన్ని ఒక జాతీయ సంక్షోభంగా గుర్తించాలి. ప్రతీ పాఠశాల, కళాశాల, కుటుంబంలో ఈ విషయంపై చర్చ, చైతన్యం అవసరం. యువత మానసిక ఒత్తిళ్లకు గురికాకుండా ఉండేందుకు వారికి మానసిక ఆరోగ్య మార్గదర్శకత అవసరం. ఉపాధి అవకాశాలు పెంచాలి. సినిమా, టెలివిజన్, సోషల్ మీడియా వంటి వేదికల్లో గంజాయి వాడకాన్ని ప్రోత్సహించే దృశ్యాలను నియంత్రించాలి. నిత్యజీవితంలో ప్రతి ఒక్కరికీ ఈ పోరాటంలో భాగస్వామ్యం ఉండాలి. గంజాయి మహమ్మారి మన దేశ యువతను బలి తీసుకుంటోంది. అది కేవలం ఒక మత్తు పదార్థం కాదు – అది ఒక భవిష్యత్ హంతక మార్గం. ఈ మత్తు మాయను అంతమొందించాలి. ప్రభుత్వాలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మానసిక నిపుణులు, సమాజ సేవా సంస్థలు, యువతీ, యువకులు – అందరూ చేతులు కలిపి పని చేయాలి. అంతే కాదు, మానవతా దృష్టితో ఈ వ్యసనాన్ని ఔషధ చికిత్స, పునరావాసం, బోధన, శిక్షణ, క్రమశిక్షణ అనే అంశాలుగా అర్థం చేసుకుని ముందుకెళ్లాలి. మన దేశం ఆరోగ్యంగా ఉండాలంటే మన యువత ఆరోగ్యంగా ఉండాలి. యువత చేతులు సృష్టి కర్తలుగా ఎదగాలి. మత్తు పదార్థాలకు బానిసలుగా కాక. యువతను గంజాయి సంకెళ్ల నుండి విముక్తి చేయాలంటే – చైతన్యంతో, శక్తితో, స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఒక అడుగు ముందుకు వేయాలి. అప్పుడు గంజాయి రహిత భారతం సాధ్యమే. అప్పుడు మన దేశ భవిష్యత్తు వెలుగులవైపు ప్రయాణిస్తుంది.

# భారతదేశం గర్వించదగ్గ ఆంగ్ల రచయిత రాజారావు



20 వ శతాబ్దపు ఆంగ్లంలో వ్రాసిన అత్యంత ముఖ్యమైన భారతీయ నవలా రచయితలలో రాజారావు ఒకరు. భారత దేశం గర్వించదగ్గ ఆంగ్ల రచయిత రాజారావు (1908 – 2006) ఇంగ్లీషులో నవలలు, కథలు వ్రాసి, ప్రపంచ గుర్తింపు పొందారు. రాజారావు 1908, నవంబరు 8వ తేదీన మైసూరు రాజ్యం (ప్రస్తుతం కర్ణాటక రాష్ట్రం) లోని హసన్ పట్టణంలో ఒక స్మార్త బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. ఆయన వారి తల్లి దండ్రులకు జన్మించిన 9 మంది సంతానంలో పెద్దవారు. ఆయనకు ఏడుగురు చెల్లెల్లు, ఒక తమ్ముడు యోగేశ్వరానంద ఉన్నారు. ఇతని తండ్రి హెచ్.వి.కృష్ణస్వామి హైదరాబాదు లోని నిజాం కళాశాలలో కన్నడ భాషను బోధించేవారు. ఇతని తల్లి గౌరమ్మ ఒక గృహిణి. ఇతడు 4 యేళ్ల వయసులో ఉన్నప్పుడు ఆమె మరణించింది. ఇతడు నైజాం పరిపాలనలో ఉన్న ఆనాటి హైదరాబాదులోని మదరసా – ఎ – ఆలియాలో మెట్రిక్యులేషన్ వరకూ చదివారు. తరువాత తండ్రి పనిచేస్తున్న నిజాం కళాశాలలో డిగ్రీ చదివారు. తరువాత ఇతడు అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయంలో ఫ్రెంచి అధ్యయనం చేశారు. ఆ తర్వాత మద్రాసు విశ్వవిద్యాలయం నుండి ఇంగ్లీషు, చరిత్రలలో పట్టా పుచ్చుకున్నారు. హైదరాబాదు రాష్ట్ర ప్రభుత్వంచేత 1929లో ఏషియాటిక్ స్కాలర్‌షిప్ పొంది ఫ్రాన్స్‌లోని మొపెయి విశ్వవిద్యాలయంలో ఐరిష్ సాహిత్యంపై భారతీయ ప్రభావం అనే అంశంపై అధ్యయనం చేశాడు. 1931లో ఇతడు కేమిల్ మౌలీ అనే ఫ్రెంచి అధ్యాపకురాలిని వివాహం చేసుకున్నారు. 1939 వరకు వీరు కలిసి ఉన్నారు. తరువాత వీరి సంబంధం భగ్నమైంది. ఈ వైవాహిక జీవితం గురించి రాజారావు తన నవల "ది సెర్పెంట్ అండ్ ది రోప్"లో వర్ణించారు. 1939లో ఇతడు భారతదేశం తిరిగి వచ్చారు. 1942లో ఇతడు క్విట్ ఇండియా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. 1943-1944లో ఇతడు బొంబాయి నుండి వెలువడిన "టుమారో" అనే పత్రికకు సహ సంపాదకుడిగా వ్యవహరించారు. "శ్రీ విద్యా సమితి" అనే సాంస్కృతిక సంస్థ ప్రారంభానికి ఆయన ముఖ్య కారకులు. ఇతడు "చేతన" అనే మరో సాంస్కృతిక సంస్థతో కూడా అనుబంధాన్ని కలిగి ఉన్నారు. ఇతడు 1966 నుండి 1986 వరకు ఆస్టిన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్‌లో తత్త్వశాస్త్రాన్ని బోధించారు. అక్కడ ఇతడు బోధించిన వాటిలో మార్క్సిజం నుండి గాంధీయిజం దాకా, మహాయాన బౌద్ధము, భారతీయ తత్త్వము, ఉపనిషత్తులు మొదలైనవి ఉన్నాయి. 1965లో ఇతడు అమెరికన్ రంగస్థల నటి కేథరిన్ జోన్స్‌ను వివాహం చేసుకున్నారు. వారికి క్రిస్టఫర్ రామారావు అనే ఒక కుమారుడు కలిగారు. 1986లో ఆమెకు విడాకులు ఇచ్చి సూసన్ వాట్‌ను మూడవ వివాహం చేసుకున్నారు. సూసన్ 1970లో టెక్సాస్ యూనివర్సిటీలో ఇతని శిష్యురాలు. అయన తన రచనా వ్యాసంగంపు తొలిదశలో ఫ్రాన్సు దేశంలో ఫ్రెంచి, ఇంగ్లీషు, కన్నడ భాషలలో కథలు వ్రాశాడు. 1939లో ఛేంజింగ్ ఇండియా అనే సంకలనానికి సంపాదకునిగా, విదర్ ఇండియా అనే పుస్తకాన్ని ఇక్బాల్ సింగ్‌తో కలిసి సహ సంపాదకునిగా ప్రచురించారు. జవహర్‌లాల్ నెహ్రూ వ్రాసిన సోవియట్ రష్యా సమ్ రాండమ్ స్కెచెస్ అండ్ ఇంప్రెషన్స్ అనే పుస్తకానికి సంపాదకుడిగా ఉన్నారు. ఇతడు జాతీయోద్యమంలో పాల్గొన్న అనుభవాలు ఇతని తొలి నవల "కాంతాపుర"లోను కథా సంకలనం "ది కౌ ఆఫ్ ది బ్యారికేడ్స్"లోను ప్రతిఫలించాయి. ఫ్రాన్స్ నుండి తిరిగి వచ్చిన చాలా కాలం తర్వాత 1960లో ఇతడు "ద సర్పెంట్ అండ్ ద రోప్" రచించారు. దీనిలో భారతీయ పాశ్చాత్య సంస్కృతుల మధ్య సంబంధాలను నాటకీయ ఫక్కీలో వర్ణించబడింది. ఈ నవల పేరులోని సర్పం, భ్రాంతికి, త్రాడు, వాస్తవానికి ప్రతీకలు. కాంతాపుర (1938), ద సర్పెంట్ అండ్ ద రోప్ (1960), ద క్యాట్ అండ్ షేక్స్‌పియర్: ఎ టేల్ ఆఫ్ ఇండియా (1965), కామ్రేడ్ కిరిలోవ్ (1976), ద చెస్ మాస్టర్ అండ్ హిజ్ మూవ్స్ (1988), ఆన్ ది గంగా ఘాట్ (1989), ద కౌ ఆఫ్ ది బ్యారికేడ్స్ (1947), ద పోలీస్‌మాన్ అండ్ ద రోజ్ (1978), ద ట్రూ స్టోరీ ఆఫ్ కనకపాల, ఇన్ ఖందేష్, కంపేనియన్స్, ద కౌ ఆఫ్ ది బ్యారికేడ్స్‌అక్కయ్య, ద లిటిల్ గ్రామ్ షాప్, జవని, నిమ్క, ఇండియా ఎ ఫేబుల్, ద పోలీస్‌మాన్ అండ్ ద రోజ్‌బీ ఛేంజింగ్ ఇండియా: ఏన్ ఆంథాలజీ (1939)బీ టుమారో (1943-44)బీ విదర్ ఇండియా? (1948) ద మీనింగ్ ఆఫ్ ఇండియాబీ వ్యాసాలు (1996)బీ ద గ్రేట్ ఇండియన్ వే: ఎ లైఫ్ ఆఫ్ మహాత్మాగాంధీ, జీవిత చరిత్ర (1998), ద బెస్ట్ ఆఫ్ రాజారావ్ (1998), 5 ఇండియన్ మాస్టర్స్ (రాజారావు, రవీంద్రనాథ్ ఠాగూర్, ప్రేమ్‌చంద్, డా. ముల్క్ రాజ్ ఆనంద్, కుష్వంత్ సింగ్) (2003) తదితర రచనలు చేశారు. రాజారావు భారతదేశపు అత్యున్నత గౌరవాలు పొందారు. 1964: కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుబీ 1969: పద్మభూషణ్ పురస్కారంబీ 1988: న్యూస్టాడ్ట్ అంతర్జాతీయ సాహిత్య బహుమతిబీ 2007 లో మరణానంతరం పద్మ విభూషణ్ పురస్కారం లభించాయి. ఇతడు 2006, జూలై 8వ తేదీన టెక్సాస్ రాష్ట్రంలోని ఆస్టిన్ నగరంలోని తన గృహంలో 97వ యేట గుండెపోటుతో మరణించారు.

# విలక్షణ నటుడు సంజీవ్ కుమార్




ఒక విలక్షణమైన నటుడు. రంగస్థలం అంటే అతనికి ప్రాణం. సినిమాల్లోకి రావాలని ప్రయత్నిస్తున్న సమయంలో రాజశ్రీ సంస్థ స్క్రీన్ టెస్ట్‌లో విఫలమయ్యాడు. అతడే ఆ తర్వాత జాతీయ స్థాయిలో ఉత్తమ నటుడుగా రెండుసార్లు 'భారత్' అవార్డులను అందుకోవడం విశేషం. ఆయనే సంజీవ్ కుమార్. సంజీవ్ కుమార్ అసలు పేరు హరిహర్ జెఠాలాల్ జరీవాలా (హరిభాయ్ అని కూడా పిలిచేవారు.) ఆయన 1938 జూలై 9న సూరత్, బాంబే ప్రెసిడెన్సీ, బ్రిటిష్ ఇండియాలో ఒక గుజరాతీ పటేల్ కుటుంబంలో జన్మించారు. ఇతని బాల్యం సూరత్‌లో గడచింది. తరువాత ఆయన కుటుంబం ముంబాయికి తరలి వెళ్ళింది. అక్కడ ఒక ఫిలిం స్కూలులో సంజీవ్ కుమార్ శిక్షణ పొందారు. తద్వారా బాలీవుడ్‌లో నటుడిగా స్థిరపడ్డారు. నట జీవితాన్ని నాటక రంగం ద్వారా ప్రారంభించారు. మొదట ఇతడు ముంబాయిలోని "ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్", తర్వాత "ఇండియన్ నేషనల్ థియేటర్" సంస్థల నాటకాలలో వేషాలు వేశారు. రంగస్థల నటుడిగా ఇతడు 22 ఏళ్ల వయసులో ముసలి వేషాలు వేసేవారు. 1952లో శశిధర్ ముఖర్జీ బెంగాలి సినిమా 'బసు పరివార్' చిత్రాన్ని హిందీలో 'హమ్ హిందుస్తానీ' పేరుతో 1960లో పునర్నిర్మించారు. సునీల్ దత్, ఆశాపరేఖ్ జంటగా నటించిన ఈ చిత్రం ద్వారా సంజీవ్ కుమార్ బాలీవుడ్‌కు పరిచయమయ్యాడు. ఇతనితోపాటే ప్రేమ్ చోప్డా కూడా వెండితెరకు చేరువయ్యారు. హీరోగా హిందీ సినిమాలో పరిచయం కావడానికి సంజీవ్ కుమార్‌కు ఐదేళ్లు పట్టింది. 1965లో 'నిశాన్' అనే సినిమా ద్వారా కథా నాయకుడి వేషాలు వేయడం మొదలు పెట్టాడు. 1968లో 'సంఘర్ష్' సినిమాలో ప్రముఖ నటుడు దిలీప్ కుమార్‌తో కలిసి నటించారు. తరవాత 'స్మగ్లర్', 'పతి పత్ని', 'హుస్న్ అవుర్ ఇష్?', 'బాదల్' వంటి సినిమాల్లో నటించినా సంజీవ్ కుమార్‌కు పెద్దగా గుర్తింపు రాలేదు. హిందీ సినిమాలలోనే కాక మారాఠీ, తెలుగు, పంజాబీ, సింధీ, తమిళ, గుజరాతీ సినిమాలలో కూడా నటించారు. ఇతడు గుల్జార్, ఎ.కె.హంగల్, హృషీకేశ్ ముఖర్జీ, యశ్ చోప్రా, సుభాష్ ఘాయ్, సత్యజిత్ రే మొదలైన దర్శకులతో పనిచేశారు. అరుణా ఇరానీ, జయ బాధురి, ఎల్.విజయలక్ష్మి, రాఖీ, లీనా చంద్రావర్కర్, సులక్షణా పండిట్, మౌసమీ చటర్జీ, యోగీతా బాలీ, అపర్ణా సేన్, షర్మిలా ఠాగూర్ మొదలైన నటీమణుల సరసన నటించారు. ఇతడు నటించిన షోలే చిత్రంలో ఠాకూర్ పాత్ర ఇతడికి మంచి పేరు తెచ్చి పెట్టింది. 'నయాదిన్ నయిరాత్' సినిమాలో తొమ్మిది పాత్రలను ధరించారు. ఈ పాత్రలను తమిళం (నవరాత్రి)లో శివాజీ గణేశన్, తెలుగు (నవరాత్రి)లో అక్కినేని నాగేశ్వరరావు పోషించారు. బాలీవుడ్‌లో ప్రవేశించిన తొలిరోజుల్లో లఘు బడ్జెట్ సి-గ్రేడ్ చిత్రాల్లో నటించారు. 1965లో 'నిషానా' సినిమాతో హీరో అవతార మెత్తిన సంజీవ్ కుమార్ అచిరకాలం లోనే 'ఖిలోనా' వంటి విభిన్న సినిమాల్లో అద్భుత నటనా వైదుష్యాన్ని చూపి, భవిష్యత్ ప్రస్థానానికి పునాదులు నిర్మించు కున్నారు. రాజిందర్ సింగ్ బేడి నిర్మించిన 'దస్తక్' సినిమా ఉత్తమ కథానాయకునిగా సంజీవ్ కుమార్‌కు జాతీయ పురస్కారాన్ని అందించింది. తరువాత గుల్జార్ దర్శకత్వం వహించిన 'కోషిష్', 'పరిచయ్' సినిమాలు విభిన్న పాత్రలను ప్రసాదించి సంజీవ్ కుమార్‌లోని అసలు సిసలైన నటుణ్ణి వెలికి తీశాయి. గుల్జార్ పర్యవేక్షణలోనే వచ్చిన 'ఆంధీ', 'మౌసమ్' సినిమాలు సంజీవ్ కుమార్ నట ప్రస్థానాన్ని సుస్థిరం చేశాయి. తరువాత గుల్జార్ దర్శకత్వంలో వచ్చిన 'కోషిష్' సినిమా సంజీవ్ కుమార్‌కు ఉత్తమ నటుడిగా జాతీయ బహుమతి తెచ్చి పెట్టింది. ఇక 'షోలే' సినిమాలో ఠాకూర్ బలదేవ్ సింగ్ పాత్రలో ఆయన ఒదిగి పోయారు. ఆయనకు పుట్టుకతోనే గుండెలో లోపం వుండేది. అది జన్యుపరంగా సంక్రమించినదే. 1976లో తొలిసారి గుండెపోటు వచ్చినప్పుడు అమెరికాలో బైపాస్ చికిత్స చేయించు కున్నారు. అయితే 1985 నవంబరు 6న సంజీవ్ కుమార్‌కు తీవ్రమైన గుండెపోటు వచ్చింది. దాంతో బ్రతికే అవకాశం లేకుండా పోయింది. అయితే ఆరోగ్యాన్ని సరిగ్గా పట్టించుకోక 47 సంవత్సరాలకే బ్రహ్మచారిగా మిగిలి తనువు చాలించారు. గుజరాత్ రాష్ట్రం సూరత్ లో ఒక వీధికి ఇతని స్మృత్యర్థం "సంజీవ్ కుమార్ మార్గ్" అని నామకరణం చేశారు. ఇతనిపేరుతో సూరత్‌లో ఒక పాఠశాల నెలకొల్పారు. 2013, మే 3వ తేదీ భారతప్రభుత్వం ఇతనిపై ఒక తపాలాబిళ్ల విడుదల చేసింది. 14 ఫిబ్రవరి 2014లో ఇతని స్వంత పట్టణం సూరత్‌లో అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి, ప్రస్తుత భారత ప్రధాని నరేంద్ర మోడీ 108 కోట్ల విలువైన సమావేశ మందిరాన్ని "సంజీవ్ కుమార్ ఆడిటోరియం" పేరుతో ప్రారంభించారు. ఇతని పేరుతో "సంజీవ్ కుమార్ ఫౌండేషన్" ఒక జాతీయ స్థాయి సేవా సంస్థ ఏర్పాటు చేయబడింది. ఈ సంస్థ బాలల విద్య, ఆరోగ్య, సాంస్కృతిక అభ్యున్నతికై పనిచేస్తున్నది.

## కాకలు తీరిన కమ్యునిస్టు యోధుడు

భారత రాజకీయ రంగంలో అగ్రశేణి నాయకుల్లో ఒకరైన జ్యోతిబసు భారత స్వాతంత్ర్యోద్యమంలో, ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించారు. ఆయన భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) తొలితరం నాయకులు, మొదటి పోలిట్ బ్యూరో సభ్యులు. 23 సంవత్సరాలు వరసగా ఒకే రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా పనిచేసిన సుదీర్ఘ పాలనా అనుభవ శాలి. ప్రధాని కావడానికి అవకాశం వచ్చినా, పార్టీ నిర్ణయానికి కట్టుబడి పార్టీ ఆదేశానుసారం దూరంగా నిలిచి క్రమశిక్షణకు మారు పేరుగా నిలిచిన నిబద్ధత కలిగిన ఆదర్శ నేత ఆయన. సీపీఎం కురువృద్ధుడు జ్యోతిబసు పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి 23 సంవత్సరాల పాటు విరామం లేకుండా ముఖ్యమంత్రిగా సేవలందించి చరిత్ర సృష్టించారు. పశ్చిమ బెంగాల్ లో రైతాంగ కార్మికులను సమీకరించి రైతాంగ ఉద్యమాల్లో, పీడిత ప్రజల ఉద్యమాల్లో జ్యోతి బసుది పాత్ర మరువ లేనిది. దేశంలో గ్రామ పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేసి భూ సంస్కర ణలు అమలు చేసి కౌలుదారు లకు, కార్మికులకు రక్షణ కల్పించిన రాష్ట్ర ప్రభుత్వంగా బెంగాల్ ను తీర్చిదిద్దిన పాలనా సంస్కరణ వాది జ్యోతిబసు. 1914 జూలై 8న కోల్కత్తాలో బెంగాలీ మధ్యతరగతి కుటుంబం లో జ్యోతి బసు... నిశికాంత్ బసు, హేమలతా బసు దంపతులకు జన్మించారు. స్థానికంగా కలకత్తా (నేటి కోల్కత) లోనే జ్యోతి విద్యా భ్యాసం చేశారు. ప్రెసిడెన్సీ కళాశాలలో బసు తన డిగ్రీ పూర్తి చేశారు. ఉన్నత చదువుల కోసం 1935 లో ఇంగ్లాండు వెళ్ళారు. ఇంగ్లాండులో న్యాయ శాస్త్రంలో విద్యనభ్యసించే సమయంలో గ్రేట్ బ్రిటన్ కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులై, రాజకీయాలపై ఆసక్తి పెంచు కున్నారు. 1938లో జవహర్ లాల్ నెహ్రూ లండన్ పర్యటన సమయంలో సదస్సు నిర్వహణ బాధ్యతను జ్యోతి బసు తీసు కున్నారు సుభాష్ చంద్రబోస్ పర్యటన సమయంలో కూడా జ్యోతి బసు ఏర్పాట్లు చేసారు. 1940లో న్యాయశాస్త్ర విద్య పూర్తి చేసుకొని మిడిల్ టెంపుల్ వద్ద బారిస్టర్ గా అర్హత సాధించి, అదే సంవత్సరంలో భారత దేశానికి తిరిగి వచ్చారు. 1944లో ట్రేడ్ యూనియన్ ఉద్యమాలలో పాలు పంచుకొని ఆ తరువాత యూనియన్ ప్రధాన కార్యదర్శి అయ్యారు. 1946లో తొలిసారిగా బెంగాల్ శాసనసభకు ఎన్నికయ్యారు. బి.సి. రాయ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో శాసన సభలో ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. 1967లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడంతో అజయ్ ముఖోపాధ్యాయ నేతృత్వం లోని ప్రభుత్వంలో 1967 నుండి 1969 వరకు పశ్చిమ బెంగాల్ ఉప ముఖ్య మంత్రిగా వ్యవహరించారు. 1972 లో రాష్ట్రంలో మళ్ళీ కాంగ్రెస్ గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేయగా, జ్యోతి బసు కూడా తన శాసనసభ స్థానంలో ఓటమి పాలైనారు. తర్వాత 1977 జూన్ 1 నుండి 2000 నవంబరు 6 వరకు నిరాటంకంగా జ్యోతి బసు వరుసగా 5 సార్లు ముఖ్య మంత్రిగా పని చేశారు.

సూర్య



# లడ్డూ వేలం పాటలో రూ.2,33,333 లను అందించిన రాయికోడ్ మండలం జంగికే గ్రామ ప్రశాంత్ రెడ్డి





**అందోల్,జులై08(సూర్య రేఖ)** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని సాయిరాంనగర్ కాలనీ గణేష్ మొదటి రోజు లడ్డు వేలంపాటలో రూ.2,33, 333 లకు రాయికోడ్ మండలం జంగి కె గ్రామ వాసి ఆశీరెడ్డి చిన్నకుమారుడు ప్రశాంత్ రెడ్డి వేలంపాటలో లడ్డును దక్కించుకున్నారు.ఆ డబ్బులను సాయిరాంకాలనీ పెద్దల సమక్షంలో కాలనీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,సభ్యులు మాణిక్ రెడ్డి,వెంకటేశం,సెట్ లాల్ రెడ్డి,తిరుపతిరెడ్డి,టీవీ 9 రమేష్,సుదర్శన్ రెడ్డి, వై.శ్రీనివాస్ రెడ్డిల సమక్షంలో నగదును అందజేశారు.అనంతరం సాయిరాం కాలనీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ..ప్రశాంత్ రెడ్డి కుటుంబానికి ఆ వినాయకుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల మనోధైర్యాన్ని ఇచ్చి సుఖసంతోషాలతో పిల్లాపాపలతో చల్లగా చూడాలని సాయిరాం నగర్ కాలనీవాసులు అందరు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సాయిరాంనగర్ కాలనీవాసులు పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# దేవేందర్ నగర్ కు ప్రైమరీ స్కూల్ మంజూరు





**సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి కాలనీవాసుల క్షీరాభిషేకం**

**- పాల్గొన్న కార్పొరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,జూలై08(సూర్య రేఖ)** ఉప్పల్ డివిజన్ లోని దేవేందర్ నగర్ నగర్ కాలనీకి ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ మంజూరు అయింది.దీంతో కాలనీవాసులు మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు.ఉప్పల్ డివిజన్ దేవేందర్ నగర్ కాలనీకి అందుబాటులో ప్రభుత్వ స్కూళ్లు లేవని,ఇదే విషయాన్ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డిలు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రైమరీ స్కూల్ ను మంజూరు చేయించారన్నారు. దీంతో కాంగ్రెస్ నాయకులు దేవేందర్ నగర్ కాలనీ వాసులు మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రఫీక్, లూకాస్,ఉపేందర్ రెడ్డి శ్రీకాంత్ యాదవ్ అలీం వెంకట్ రెడ్డి,గరిక సుధాకర్ ఎం.జంగయ్య సందీప్ భాస్కర్,శగా శ్రీధర్,జంగయ్య,సతీష్ గౌడ్ జి.స్వామి కే.స్వామి నాగమల్లయ్య,శంకర్ గౌడ్ రాములు గణేష్ అశోక్ సుధాకర్ మధు ప్రశాంత్,సునీత,మధు నాయక్ లక్ష్మణ్ ఆదిల్ అక్రమ్,నజీమ్,లత తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా





**-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్,జూలై08(సూర్య రేఖ)** ఉప్పల్ నియోజక వర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.మంగళవారం ఉప్పల్ డివిజన్ పరిధిలోని దేవేందర్ నగర్ లో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులుతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. దేవేందర్ నగర్ కాలనీలో నెలకొన్న ప్రధాన సమస్య డ్రైనేజీ వ్యవస్థ,స్ట్రీట్ లైట్ అలాగే కమ్యూనిటీ హాల్ నిర్మాణం,వాటర్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గోల్కొండ జగదాంబ మహంకాళీ ఎల్లమ్మ తల్లి 4వ పూజ హుండీ ఆదాయం రూ.3,27,654



**నాంపల్లి,జూలై08(సూర్యరేఖ)** గోల్కొండ కోటలో వెలసిన మహిమాన్విత జగదాంబ మహంకాళీ ఎల్లమ్మ తల్లికి 4వ పూజ వరకు భక్తులు సమర్పించిన కానుకలు దేవాదాయ శాఖ ఈఓసి.వసంత,ఎండోమెంట్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ నరేష్,ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కోంటేపూడి చంటిబాబు పాలకమండలి సమక్షంలో మంగళవారం హుండీని లెక్కించారు.ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ కోంటేపూడి చంటిబాబు మాట్లాడుతూ. భక్తులు సమర్పించిన అమ్మవారి హుండీ లెక్కించగా వచ్చిన ఆదాయం రూ.3,27,654 వచ్చినట్టుగా ఓ ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో వృత్తి పనివారల సంఘం అద్యక్షులు శివ శంకర్,ఉత్సవ కమిటీ పాలక వర్గ సభ్యులు నాగులపల్లి శ్రీకాంత్,సంతోష్ గౌడ్,ప్రదీప్ కుమార్,సింగ్ జోగి యాదగిరి డి.అనిత భక్తులు సేవాదార్లు తదితరులు పాల్గొన్నారు.

**10 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.**

గోల్కొండ కోటలో వెలసిన మహిమాన్విత జగదాంబ మహంకాళీ ఎల్లమ్మ తల్లిని మంగళవారం సుమారు 10 వేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించి,మొక్కులు చెల్లించుకున్నారని ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కోంటేపూడి చంటిబాబు తెలిపారు.

## ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఎర్రం చంద్రశేఖర్..



**కామారెడ్డి,జూలై08(సూర్య రేఖ)** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) కామారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఎర్రం చంద్రశేఖర్ ను నియమించడం జరిగిందని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ నియామక పత్రాన్ని ఐవిఎఫ్ సెంట్రల్ అడ్వైజరీ బోర్డు కమిటీ చైర్మన్ గంజి రాజమౌళి గుప్త,జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తలు హైదరాబాద్ లో నియామక పత్రాన్ని అందజేశారు.దేశవ్యాప్తంగా ఉన్న వైశ్యులను ఏకం చేయడం కోసం ఐవిఎఫ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని,కామారెడ్డి జిల్లాలో ఐవిఎఫ్ ను బలోపేతం చేసి,పేద ఆర్యవైశ్యులకు అండగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్,కోశాధికారి కొడిపాక నారాయణ,రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు కట్ట రవికుమార్,మేడ్చల్ అధ్యక్షులు సంబు పాండయ్యలు పాల్గొన్నారు.

## వైఎస్ కు ఘనంగా నివాళులర్పించిన ఉప్పల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు



**ఉప్పల్,జులై08(సూర్య రేఖ):** జనహృదయనేత,సంక్షేమ ప్రధాత,అపర భగీరథుడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా గాంధీభవన్ లో జరిగిన కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి,బొజ్జ రాఘవరెడ్డిల ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏఎస్.రావు నగర్ మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవి కుమార్,రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు,ఐవైసీ మాజీ నేషనల్ కోఆర్డినేటర్ వినోద్ ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బరంపేట కృష్ణ ముదిరాజ్,పబ్బోజు బిక్షపతి చారి తదితరులు పాల్గొని వైఎస్ కు ఘనంగా నివాళులర్పించి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రపంచంలోని అన్ని ప్రాంతాలలో వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అభిమానులున్నారని,సంక్షేమం అంటేనే మొదట గుర్తుకు వచ్చేది రాజశేఖర్ రెడ్డి అని పేర్కొన్నారు.ఆరోగ్యశ్రీతో పాటు పేదరిక నిర్మూలనకు కృషి చేసి ప్రజల హృదయాలలో చిరస్మరణీయుడిగా వైఎస్ నిలిచి పోవడం జరిగిందని,అనేక రాష్ట్రాలలో ప్రస్తుత ముఖ్యమంతులు వైఎస్ అడుగుజాడల్లో నడుస్తున్నారని ఆయన గుర్తు చేశారు.

## లయన్స్ క్లబ్ సహారంతో, ఉచిత కంటి పరీక్ష శిబిరం




**బెల్లంపల్లి,జులై08(సూర్య రేఖ)** బెల్లంపల్లిలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో శాంభవి ఐ విజన్ సెంటర్ బెల్లంపల్లి వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి పరీక్ష శిభిరం ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా కంటి పరీక్ష నిపుణులు కొంకటి అంజయ్య ఆధ్వర్యంలో సుమారు 80 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా వారిలో 7 మందికిగాను శుక్లాలను గుర్తించారు.వారికి లయన్స్ ఐ హాస్పిటల్ లో ఉచిత కంటి ఆపరేషన్ చేయించడం జరుగుతుందని క్లబ్ అధ్యక్షులు లయన్ దాసరి అరుణ సుందరి,సెక్రటరీ లయన్ ఆదర్శ్ వర్ధన్ రాజ్ తెలిపారు.ఇలాంటి సేవలకు ఎల్లప్పుడూ తాను ముందుంటానని సహకరిస్తానని కంటి పరీక్ష నిపుణులు కొంకటి అంజయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో శాంభవి ఐ విజన్ సెంటర్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం..!







**జూలై 9న జరిగే అఖిల భారత సమ్మెను విజయవంతం చేద్దాం**

**బెల్లంపల్లి,జూలై08(సూర్య రేఖ)** అఖిల భారత సమ్మెను విజయవంతం చేయాలని టిఎస్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.మణి రాంసింగ్ అన్నారు.కాసిపేట-1,కాసిపేట-2,గనులపై సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక సమావేశాన్ని నిర్వహించారు.బుధవారం జరగబోవు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని పిలుపు సమ్మె విచ్ఛిన్నానికి పాల్పడుతున్న సింగరేణి యాజమాన్యం యాజమాన్యానికి వంత పాడుతున్న విచ్ఛిన్నకర శక్తుల నుండి అప్రమత్తంగా ఉండి సమ్మె విజయవంతానికి కార్మిక వర్గం కృషి చేయాలన్నారు. నాలుగు లేబర్ కోడ్లపై ప్రచురించిన బుక్ లెట్ విడుదల,నాలుగు లేబర్ కోడుల రద్దు,ప్రభుత్వ రంగ పరిశ్రమల రక్షణకై దేశ వ్యాప్తంగా జూలై 9న జరిగే అఖిల భారత సమ్మె విజయవంతంను చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం పని గంటలు పెంచుతూ తీసుకొచ్చిన 282, జీవోను రద్దు చేయాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చారు.సమ్మెలో సంఘటిత, అసంఘటిత కార్మికవర్గం పాల్గొని విజయవంతం చేయాలన్నారు.కార్మిక చట్టాల రద్దు,ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ,కనీస వేతనాల పెంపు,ఉద్యోగ భద్రత,ఉపాధి హక్కుల సాధనకై దేశ రక్షణకై జరుగుతున్న సార్వత్రిక సమ్మె అన్నారు.మోడీ ప్రభుత్వం బొగ్గు బ్లాకుల ప్రవేటీకరణ నిలిపివేయాలని,బొగ్గు ఆధారిత పరిశ్రమలను నెలకొల్పాలని,ఉపాధి అవకాశాలను కల్పించాలని 8 గంటల పని దినాన్ని పరిరక్షించాలని,కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని తదితర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని డిమాండ్ చేశారు.సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులు జులై 9 న జరిగే సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కార్మికవర్గానికి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో టీజిఎల్ బికేఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి.చాంద్ పాషా,ఎస్ జికేఎస్ రాష్ట్ర కన్వీనర్ అంబాల మహేందర్ తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు నీరటి రాజన్న, టియుసిఐ జిల్లా కన్వీనర్,గోగర్ల శంకర్ టిఎన్టియుసి నాయకులు మేకల రాజన్న,ఎండీ సుభాన్ టియుసిఐ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో విద్యకు పెద్దపీట వేస్తున్న రేవంతన్నకు కృతజ్ఞతలు





**-గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్**

**ఉప్పల్,జూలై08(సూర్య రేఖ):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్లాపూర్ డివిజన్ సింగం చెరువు తండాకు ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాల మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా మల్లాపూర్ డివిజన్ ఎస్టీ సెల్ అధ్యక్షులు హజ్మీరా మహేష్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ కృతజ్ఞతా కార్యక్రమానికి గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదలకు విద్య అందాలనే ఉద్దేశంతో పేదలున్న ప్రతి ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాల మంజూరు చేసినట్లు తెలిపారు.సింగం చెరువు తండాకు ప్రైమరీ పాఠశాల మంజూరు కావడం శుభపరిణామం అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా స్థానికులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డిలకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి వివిఎస్.ప్రకాష్ రెడ్డి,వి.శ్రీనివాస్ సునీల్ సంతోష్ రేవంత్,జూపల్లి రాజేష్,తండా అసోసియేషన్ సభ్యులు బాలు నాయక్,నరేష్ నాయక్,దాము నాయక్,జీతూ నాయక్ వినోద్ నాయక్ శేఖర్ నాయక్,పవన్ నాయక్ వెంకట్ నాయక్,లింగ నాయక్,సాగర్ నాయక్ మహిళలు స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకులు వివిఎస్.ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



- పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,జూలై08(సూర్య రేఖ):** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి సందర్భంగా నాచారం చౌరస్తాలో వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి నాచారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు వివిఎస్ ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో వందలాది మంది కార్యకర్తల మధ్య ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి నివాళులర్పించారు.అనంతరం కేక్ కటింగ్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాజశేఖర్ రెడ్డి ఎన్నో సంస్కరణలు పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ,ఫీజు రీయింబర్స్ మెంటు రుణమాఫీ రైతులకు ఉచిత విద్యుత్తు వంటి పథకాలను అమలు చేశారని గుర్తు చేసుకున్నారు.నేటి తరం నాయకులకు వైయస్ రాజశేఖర రెడ్డి పాలన రోల్ మోడల్ అని అన్నారు.అనంతరం వివిఎస్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ..రాజశేఖర్ రెడ్డి హయాంలో చేపట్టిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. రాజశేఖర్ రెడ్డిని పార్టీలకతీతంగా గుర్తు చేసుకోవడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్,మహిపాల్ రెడ్డి,మహేందర్ రెడ్డి,రామ్ రెడ్డి జి.క్రిష్ణా రెడ్డి,శ్రీకాంత్ గౌడ్,కప్పర సాయి కిరణ్ గౌడ్,సుధాకర్ రెడ్డి,రఘు,సునీల్ రెడ్డి,రమేష్ గౌడ్,ప్రేమ్ కుమార్,శ్రీనివాస్,సేవాదల్ వెంకటేష్ క్రుపాకర్,రేవంత్,ఫిరోజ్,ప్రవీణ్ గౌడ్ జపాత్ నూతనగంటి రాజు,బాలు,సుజాత,విజయ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,జులై08(సూర్య రేఖ):** నాచారం చౌరస్తాలో నాచారం,మల్లాపూర్ కాంగ్రెస్ నేతలతో కలసి వైఎస్ఆర్ జయంతిలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఉమ్మడి రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా మంగళవారం ఉదయం మందముల పరమేశ్వర్ రెడ్డి నాచారం చౌరస్తాలో వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాజశేఖర్ రెడ్డి ఎన్నో సంస్కరణలు పేద ప్రజల కోసం ఆరోగ్యశ్రీ,ఫీజు రీయింబర్స్ మెంటు రుణమాఫీ,రైతులకు ఉచిత విద్యుత్తు వంటి పథకాలను అమలు చేశారని గుర్తు చేసుకున్నారు.నేటి తరం నాయకులకు వైయస్ రాజశేఖర రెడ్డి పాలన రోల్ మోడల్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాచారం మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు దంతూరి రాజు గౌడ్,పీజీ.సుదర్శన్,నెమలి అనిల్,కోయగూర బాలరాజ్,ప్రభాకర్ రెడ్డి మెరుపుల బాలరాజ్,ఫసీదుదిన్,ఎస్ వి.కిట్టు నందులల్,మహేష్ నాయక్ మల్లు భాయ్ శైలజ సోనీ ఇంతియాజ్ లక్ష్మి కళావతి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం..



**నిజాంపేట,జులై08(సూర్యరేఖ)** నిజాంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయురాలు అరుణ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పాఠశాలలో కావలసిన మౌలిక వసతులపై తల్లిదండ్రులకు వివరించారు.పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగడంతో అదనపు గదులు లేక ఇబ్బందులు గురవుతున్నామని విద్యార్థులను చెట్ల కింద కూర్చో బెట్టి విద్యను అందిస్తున్నామని తెలిపారు. వర్షాకాలం ఇబ్బందులు తలెత్తుతున్నాయని పాఠశాల అభివృద్ధి కోసం పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందన్నారు.పాఠశాలలో ముఖ్యంగా విద్యార్థులకు టాయిలెట్ సౌకర్యం లేక చిన్నపిల్లలు ఇబ్బందులు పడుతున్నారు.ఇకనైనా పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉండాలని పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజేందర్ శ్రీకాంత్ గౌడ్,ఇంతియాజ్ భాను,శ్రీలత,ప్రమీల,బాల్ లక్ష్మి,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన డాక్టర్ మోహన్ నాయక్..



**నిజాంపేట,జులై08(సూర్యరేఖ)** నిజాంపేట మండల కేంద్రానికి చెందిన కొండేరి బాల్ చందర్(48) ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించడం జరిగింది.అలాగే కల్వకుంట గ్రామానికి చెందిన గుర్రం మల్లేశం(40) గుండెపోటుతో మరణించగా మంగళవారం ఇరువురు కుటుంబాలను డాక్టర్ మోహన్ నాయక్ పరామర్శించి ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున రూ.10 వేల ఆర్థిక సాయంతో పాటు 25 కిలోల బియ్యాన్ని అందించారు.నిరుపేదలకు అండగా ఉంటున్న మోహన్ నాయక్,ఇరు గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వై.వెంకటేశం ప్రభాకర్,గందేలింగమూర్తి,మావురంలక్ష్మణ్,రాజు నాయక్,బాబు నాయక్ రతన్ సింగ్,రాజేశ్వర్,రెడ్డి శ్రీనివాస్ గౌడ్,మహేందర్ రెడ్డి,సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి,కులసంఘాల పేరుతో పాఠశాల యాజమాన్యాలకు బ్లాక్ మెయిల్





**విద్యార్థి,కుల సంఘాలపై జిల్లా కలెక్టర్,పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు**

**విద్యారంగ సమస్యలపై జిల్లా విద్యాశాఖ అధికారులను కలిసిన ట్రస్మా బృందం**

**మంచిర్యాల,జులై08(సూర్య రేఖ)** విద్యార్థి,కుల సంఘాల పేరుతో చాలామణి అవుతున్న కొందరు జిల్లాలోని పలు పాఠశాలలను బెదిరింపులకు గురిచేసి డబ్బులు ఇవ్వాలని పాఠశాల యాజమాన్యాలను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు దామెర్ల సిద్దయ్య ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ హాస్పిటలలో వారి ఆస్తులను రక్షణకోసం,ఎవరైనా ధ్వంసం చేస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకునే విధంగా ఏదైతే చట్టం ఉన్నదో,అదే చట్టాన్ని మా ప్రైవేట్ పాఠశాలలకు కూడా వర్తించే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్ కు ప్రైవేటు పాఠశాలల సంఘం ట్రస్మా సభ్యులు మంగళవారం వినతి పత్రం అందజేశారు.అనంతరం దామెర్ల సిద్దయ్య మాట్లాడుతూ..రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా మంచిర్యాల జిల్లాలో విద్యార్థి సంఘాలు,కుల సంఘాలు ఉన్నాయని,కొన్ని విద్యార్థి సంఘాలు కుల సంఘాలు పాఠశాలలో బుక్స్,యూనిఫామ్స్ అమ్ముతున్నారని మా ప్రైవేట్ పాఠశాలలపై అధికారులకు ఫిర్యాదు చేయడమే కాకుండా స్వయంగా వారే తనిఖీ చేస్తామని పాఠశాల బోధన సమయంలో పాఠశాల ఆవరణలోకి వచ్చి పాఠశాలను సజావుగా నడుపకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విద్యాశాఖ ఇచ్చిన గుర్తింపు,నిబంధనల ప్రకారమే మేము పాఠశాలను నడుపుతున్నామనీ,కానీ చాలామంది ఎలాంటి గుర్తింపు లేకుండా ఏ యూనివర్సిటీలో చదవకుండా,ఉద్యోగాలు చేస్తూ పెళ్ళి చేసుకుని వారి పిల్లలు ఏదో ఒక పాఠశాల లో,కాలేజీలో చదివిస్తున్న వారు కొంతమంది విద్యార్థి సంఘ నాయకుడినని చెప్పుకొని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలను బెదిరిస్తూ బ్లాక్మెయిల్ చేస్తున్నారనీ వారు అన్నారు.విద్యార్థి సంఘానికి నాయకుడిగా ఉండాలంటే వారు ఏదైనా యూనివర్సిటీలో (దూర విద్య కాకుండా) విద్యను అభ్యసిస్తూ ఉండాలనీ,కానీ తెలంగాణ రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని విధంగా మన మంచిర్యాల జిల్లాలో ఇలాంటి వారు విద్యార్థి సంఘ నాయకులుగా చెలామణి అవుతూ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారనీ,ఇలాంటి నకిలీ విద్యార్థి సంఘాలు వారు అడిగిన డబ్బులు ఇవ్వకపోతే ఆ పాఠశాలపై లేనిపోని అబద్ధపు ప్రచారం చేసి పాఠశాల ఆస్తులను ధ్వంసం చెస్తున్నారనీ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.జిల్లా కోశాధికారి ఉదారి చంద్రమోహన్ గౌడ్ మాట్లాడుతూ..జిల్లా విద్యాశాఖ అధికారులు సంఘంలోని కొన్ని పాఠశాలలకు ఆర్టీఐ చట్టం కింద నోటీసులు ఇస్తున్నారని,కానీ ప్రైవేట్ పాఠశాలలకు ఆర్టీఐ చట్టం వర్తించదని గతంలో పలుమార్లు జిల్లా విద్యాశాఖ అధికారికి వివరణ ఇచ్చినా కూడా మళ్ళీ మళ్ళీ నోటీసులు ఇస్తున్నారని అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఏ విద్యార్థి సంఘ నాయకుడికి కూడా పాఠశాల నడిచే సమయంలో ప్రవేశం లేదని,వారు పాఠశాల సమయంలో పాఠశాలకు వచ్చి ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలను బెదిరింపులకు గురిచేసిన డబ్బుల కోసం బ్లాక్ మెయిల్ చేసినట్టు ఆధారాలు చూపిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. సుమారు 60 మంది ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు నేడు రామగుండం పోలీస్ కమిషనర్ ని కలిసి బ్లాక్మెయిల్ కు పాల్పడుతున్న కొన్ని విద్యార్థి,కుల సంఘాలపై ఫిర్యాదు చేసారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు దామెర్ల సిద్దయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు శ్రీకాంత్ రెడ్డి,జిల్లా కోశాధికారి ఉదారి చంద్రమోహన్ గౌడ్,రాష్ట్ర నాయకులు రాపోలు విష్ణువర్ధన్ రావు,కస్తూరి పద్మ చరణ్ సురభి శరత్ కుమార్,అఖిలేందర్ సింగ్,గోపతి సత్తయ్య మంచిర్యాల పట్టణ అధ్యక్షులు కొమ్ము దుర్గాప్రసాద్ పట్టణ కోశాధికారి మోహన్ వర్మ మందమరి పట్టణ అధ్యక్షులు పెద్దపల్లి ఉప్పలయ్య దండేపల్లి మండల అధ్యక్షుడు బొలిశెట్టి లక్ష్మీనారాయణ బెల్లంపల్లి మండల అధ్యక్షులు రాజలింగు,పోలు శ్రీనివాస్,కరుణాకర్ రెడ్డి సిహెచ్ విక్రమ్ రావు,వసీం,పెంచాల శ్రీధర్ కృష్ణమూర్తి,శేషు తదితరులు సుమారు జిల్లావ్యాప్తంగా 60 మంది కరస్పాండెంట్ లు పాల్గొన్నారు.

# నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ కు కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు

**- కార్పొరేటర్ కు చీరను బహూకరించిన కాలనీవాసులు**



**ఉప్పల్,జూలై08(సూర్య రేఖ)** రాఘవేంద్రనగర్ లో భూగర్భడ్రైనేజీ సమస్యలను నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ కు పరిష్కరించారు. మంగళవారం కాలనీవాసులు పెద్ద ఎత్తున కార్పోరేటర్ నివాసానికి వెళ్లి ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలియజేశారు.రెండు వారాల క్రితం రూ.35 లక్షల వ్యయంతో నూతన సిమెంటు రోడ్లు వేయించి సమస్యలను పరిష్కరించిన కార్పొరేటర్ కు కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భం గా కార్పొరేటర్ కు పూలదండలు శాలువాలతో సత్కరించి కాలనీవాసుల గుర్తుగా కార్పోరేటర్ కు చీరను బహూకరించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. నాచారంలో గడచిన 9 సంవత్సరాలలో రూ.100 కోట్ల కంటే ఎక్కువ నిధులు మంజూరు చేయించి నాచారంలో అభివృద్ధి చేసినట్లు ఎన్నడూ ఇలాంటి సన్మానం ఎవరు చేయలేదని భావోద్వేగానికి లోనయ్యారు. కాలనీవాసులు ఇంతపెద్ద సంఖ్యలో సమయం తీసుకుని అభినందించడానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి కార్పొరేటర్ దంపతులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తోట శ్రీనివాస్ ప్రభావతి ప్రభాకర్ రెడ్డి సిరాజు ద్దీన్,రాజుపాల్ రెడ్డి నటరాజ్ మోయిన్ బ్రహ్మయ్య రాజు,కొండల్ చారి సంతోష్ హమీద్ శ్రీనివాస్ జహంగీర్,ఒబెద్ తదితరులు పాల్గొన్నారు.

# దస్తగిరి ఫిర్లకు మొక్కులు సమర్పించిన జంగి కె గ్రామం జెట గొల్ల పిరప్ప కుటుంబం

**అందోల్,జులై08(సూర్య రేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం జంగి కె గ్రామంలో దస్తగిరి ఫిర్లకు మొక్కులు చెల్లించిన జెట గొల్ల పిరప్ప తన గ్రామ శివారులో గల దస్తగిరి ఫిర్లకు మొక్కును చెల్లించి తన గ్రామ ప్రజలకు పెద్దలకు అన్నదానం నిర్వహించి ఫిర్లకు దట్టీలు పూలమాలలు సమర్పించి టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించారు.అలాగే తన గ్రామ,మండల ప్రజలు పంటలు బాగా పండాలని పిల్లాపాపలతో సుఖశాంతులతో చల్లగా ఉండేలా చూడాలని గత సంవత్సరం మొక్కుకోవటం జరిగింది.ఆ



మొక్కును ఫిర్లకు మొక్కిన మొక్కును చెల్లించి తన ఉడత భక్తిని చాటుకున్నాడు.ఈ కార్యక్రమంకు హాజరైన పెద్దలు పిరప్ప గారికి ఆదేవుడు చల్లగా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో చూడాలని కోరుకున్నారు.



## విద్యార్థులకు యూనిఫాం షూ పంపిణీ చేసిన పూర్వ విద్యార్థి..



**నిజాంపేట,జులై08(సూర్యరేఖ)**నిజాంపేట మండల పరిధిలోని బచ్చురాజు పల్లి గ్రామంలోని ఎంపియుపిపిఎస్ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు గ్రామానికి చెందిన కానిస్టేబుల్ శ్రీనివాస్,ఆయన సొంత డబ్బులతో యూనిఫాం,షూస్, అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గతంలో విద్యాబుద్ధులు నేర్చుకున్న పాఠశాలకు తన వంతు సహాయ సహకారాలు అందించాలనే ఉద్దేశంతో విద్యార్థులకు యూనిఫాం షూస్ అందించామన్నారు.విద్యార్థులు మంచి విద్యను పొందాలని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో కల్వకుంట హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మాధురి దేవి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణా గౌడ్,రాజు,బిజెపి మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఉప కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం



**నిజాంపేట,జులై08(సూర్యరేఖ)** నిజాంపేట మండల పరిధిలోని నగరం గ్రామంలో మంగళవారం వర్షాకాలం నేపథ్యంలో చల్మెడ ఆరోగ్య ఉప కేంద్రం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వర్షాకాలం నేపథ్యంలో గ్రామంలోని ప్రజలకు జ్వరము బీపీ షుగర్,మోకాళ్ల నొప్పులు తదితర వాటికి పరీక్షలు నిర్వహించి మందులను అందించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్,ఏఎన్ఎం నిర్మల,ఎంఎల్ హెచ్ పి సౌజన్య,ఆశ వర్కర్ స్వప్న గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే అవగాహన..



**నిజాంపేట,జులై08(సూర్యరేఖ)**నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ (కె)గ్రామంలో మంగళవారం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని గ్రామస్తులకు పాటల ద్వారా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..యువత గంజాయి డ్రగ్స్ కు బానిస కావద్దన్నారు. గ్రామంలో గ్రామస్తులందరూ పరిసరాల పరిశుభ్రత పాటుపడాలన్నారు. బడిబాట కార్యక్రమంలో పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోకి పంపాలని ప్రైవేట్ బడులకు పంపి అప్పులపాలు కావద్దని ప్రభుత్వ సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాకారులు,టీమ్ కోఆర్డినేటర్ శివొల్ల కృష్ణ,ఆస రామారావు,బిట్ల ఎల్లయ్య,కమ్మరి నర్సయ్య సిద్ధులు తుమ్మల,ఎల్లయ్య,సందుర్ల శేఖర్,టెక్మాల్ విజయలక్ష్మి మాధవి బండారు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వర్ధమాన హీరో సందీప్ అశ్వ జన్మదిన వేడుకలు



**ఉప్పల్,జూలై08(సూర్య రేఖ):** సినీ వర్ధమాన యువ హీరో సందీప్ అశ్వ జన్మదిన వేడుకలు మంగళవారం హబ్సిగూడలో సందీప్ అశ్వ అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జెసిబి రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.అనంతరం సందీప్ అశ్వను శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ..సందీప్ అశ్వ భవిష్యత్తులో నెంబర్ వన్ హీరోగా ఎదుగుతాడనడంలో సందేహం లేదన్నారు.ఈ కార్యక్రమంలో బుర్ర నరసింహ,అరటికాయల భాస్కర్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అలంపూర్ జోగులాంబ అమ్మవారికి సబ్జీ మండి గంగపుత్ర సంఘ బోనం సమర్పణ





**సకాలంలో వర్షాలు కురిపించి చల్లగా చూడాలని వేడుకున్న సంఘం అధ్యక్షులు దొర్నుల శ్రీనివాస్**

**నాంపల్లి,జూలై08(సూర్యరేఖ)** దేశంలో ప్రసిద్ధిగాంచిన శక్తి పీఠాలలో ఒకటైన అలంపూర్ జోగులాంబ అమ్మవారికి హైదరాబాద్ సబ్జీ మండి ప్రాంతంలోని గంగపుత్ర సంఘ అధ్యక్షులు దొర్నుల శ్రీనివాస్ పాలకవర్గం ఆధ్వర్యంలో మొదటిసారిగా అమ్మవారికి బోనము సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షులు దొర్నుల శ్రీనివాస్ మాట్లాడుతూ..జోగులాంబ అమ్మవారి కృపా కటాక్షాలతో సమృద్ధిగా వర్షాలు కురిపించాలని వేడుకున్నామన్నారు. చెరువు, కుంటల ల్లో సమృద్ధిగా నీటిని అమ్మవారి కల్పించాలని మంగళవారం అమ్మవారికి బోనం సమర్పించడం అయ్యిందన్నారు. చెరువు కుంటలల్లో సమృద్ధిగా నీటితో నిండడం వాళ్ళ మత్స్య సంపద వృద్ధి చెంది గంగపుత్రుల జీవనం మెరుగుపడుతుందని అమ్మవారి కృపకు పాత్రులై సుఖ సంతోషాలతో ఉంటామని అన్నారు.తల్లి సకాలంలో వర్షాలు కురిపించి మమ్ములను చల్లగా దీవించు తల్లి,ప్రజలందరికీ చల్లని దీవెనలు ఇస్తుందని మా యొక్క నమ్మకం అన్నారు. అమ్మవారికి ప్రత్యేకమైన పూజ కార్యక్రమాలు నిర్వహించి ఆశీస్సులు పొందడమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఆనందేసి వేణుబాబు, ఉపాధ్యక్షులు నాసా నర్సింగ్ రావు,జి.కేశవులు,కట్ట అంజయ్య విజయ్ ఆనంద్,రాజ్ కుమార్ మహంకాళి నల్ల పోచమ్మ దేవి కమిటీ ప్రధాన కార్యదర్శి కట్ట శ్రీనివాస్ గోపాల్,సలహాదారులు శివ రత్నం నిరంజన్ బాబు మహేందర్ గిరి సాయి బిక్షపతి అరుణ్ కుమార్ జితేందర్,రమేష్ బాబు శివశక్తి మున్నా తదితరులు అమ్మవారిని దర్శించుకుని దీవెనలు పొందారు.

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు చిహ్నాం బోనాలు





**-ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం**
**- ఘనంగా జిహెచ్ఎంసి కార్మికుల బోనాల వేడుకలు**
**- హాజరైన కాంగ్రెస్ నేత విహెచ్,డిప్యూటీ మేయర్**



**హైదరాబాద్,జూలై08(సూర్య రేఖ) :** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ఆషాడమాస బోనాలు చిహ్నాంగా నిలిచాయని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అభిప్రాయపడ్డారు.జిహెచ్ఎంసి ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో లోయర్ ట్యాంక్బండ్ కట్ట మైసమ్మ దేవాలయం వద్ద బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కోదండరాం మాట్లాడుతూ. జిహెచ్ ఎంసిలో కార్మికులకు కనీస వేతనాల పెంపుదల ఆవశ్యకత అత్యంత అవసరమని అన్నారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించడానికి ముఖ్య మంత్రిని కలిసి మాట్లాడుతామని ఆయన కార్మికులకు హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు మాట్లాడుతూ..సోనియా గాంధీ నాయకత్వాన రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాడని కార్మికులకు రూ.26వేల వేతనం చేయడానికి సాయి శక్తుల కృషి చేస్తామని అన్నారు. జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ. జిహెచ్ఎంసిలోని కార్మిక సంఘాలన్నీ ఐక్యమై సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. అవుట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ కన్వీనర్ ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు భారీ ఎత్తున మహిళా కార్మికులు తరలివచ్చి బోనాలను చెల్లించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి నగర అధ్యక్షుడు ఎం నరసయ్య జన సమితి నాయకులు మెరుగు శ్రీనివాస్ యాదవ్ లక్ష్మి,పల్లె వినయ్ సలీం పాషా,అరుణ్ కుమార్,రామచందర్,జైపాల్ రెడ్డి,సుధాకర్ టిఆర్ఎస్ నాయకులు ఎంఎన్ శ్రీనివాసరావు బాలకృష్ణ,ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలరాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ జహీర్,ప్రధాన కార్యదర్శి జగదీష్ ఉపాధ్యక్షులు యాదగిరి ఫయాజ్,బి రాజు జెడి కుమార్,బి అశోక్,టి మురళి,సిహెచ్ కృష్ణ భగవత్ రెడ్డి, పరశురాం,వై శివకుమార్ సిహెచ్ సోమయ్య,బి దశరథ్ వరలక్ష్మి,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మరపురాని మహానేత వైఎస్ఆర్ జయంతి వేడుకలు



**మందమర్రి,జూలై08(సూర్య రేఖ)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మరపురాని మహానేతను స్మరించుకుంటూ వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొత్కు సుదర్శన్,పైడిమల్ల నర్సింగ్ లు మాట్లాడుతూ..గొప్ప ప్రజా నాయకుడు,జన హృదయ నేత దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేపట్టి 2004 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కీలకపాత్ర పోషించారని అన్నారు. సుదీర్ఘమైన దూరదృష్టితో వైయస్సార్ సంక్షేమ పథకాలు అమలు చేశారని,పేదరికం వల్ల విద్య మధ్యలో ఆగకూడదని ఫీజు రియంబర్స్మెంట్ తీసుకొచ్చారని,పేదవాడు కూడా ఉన్నత హాస్పటల్ కు వెళ్లి వైద్య సేవలు పొందాలనే ఉద్దేశంతో ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టారని,కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అంగీకరించకపోయినా కూడా రైతులకు ఉచిత విద్యుత్ అందించారని గుర్తు చేశారు.నేడు ఎక్కడ రోడ్డు ప్రమాదం జరిగిన నిమిషాల వ్యవధిలో ఆంబులెన్స్ వస్తుందంటే అది వైఎస్ఆర్ కృషి అని అన్నారు.బడుగు,బలహీన వర్గాల కోసం ఏది అవసరమో అది గుర్తించి వాగ్దానం చేసి అమలు చేసిన నాయకుడు వైఎస్సార్ అని,అందుకే వైయస్సార్ భౌతికంగా దూరమైనా ప్రజల గుండెల్లో సజీవంగా బతికే ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నెరువట్ల శ్రీనివాస్,సేవాదళ్ పట్టణ అధ్యక్షులు సొత్కు ఉదయ్ కుమార్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కడలి శ్రీనివాస్ ఐఎన్టియూసి పట్టణ అధ్యక్షులు అడ్వకేట్ వడ్లకొండ రంజిత్ గౌడ్ యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మాయ తిరుపతి యాదవ్,సీనియర్ నాయకులు ఆలం శంకర్,గోగుల రాజయ్య,ఎర్ర రాజు ముడారపు శేఖర్,రాకం సంతోష్ విజయ్ షరీఫ్ రాచర్ల రవి,బీరం శ్రీనివాస్,పోలు సంపత్ నాంపల్లి వేణు గోపాలచారి,రాం రాజేష్,పార్టీ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆశీర్వాదం తీసుకున్న పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,జూలై08(సూర్య రేఖ):** ఉప్పల్ హిల్స్ కాలనీలో శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.అమ్మవారి వారి కళ్యాణం వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా ఉప్పల్ హిల్స్ కాలనీవాసులతో కలిసి కల్యాణంలో పాల్గొన్నారు.అనంతరం ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో కుమార్ స్వామి,అబ్బయ్య,మంగ సుధాకర్,నరసింహ గౌడ్ రామచందర్,శంకర్ నాయక్,రాజ్ కుమార్ కొమురయ్య నాగరాజు ఇతరులు పాల్గొన్నారు.

## నానక్‌రామ్‌గూడ శ్రీపోచమ్మతల్లి ఆలయ పునః నిర్మాణానికి బొర్ర సవాదేవ్ ముదిరాజ్ రూ.3 లక్షలు విరాళం.



**నాంపల్లి,జూలై08(సూర్యరేఖ)**గ్రేటర్ హైదరాబాద్ శేరిలింగంపల్లి మండలంలోని ఐటి,రియల్ ఎస్టేట్ శివారు ప్రాంతం నానక్‌రామ్‌గూడలో కొలువై ఉన్న శ్రీపోచమ్మతల్లి అమ్మవారి ఆలయ అభివృద్ధి,పునఃనిర్మాణానికి దివంగత బొర్ర అంజయ్య ముదిరాజ్ జ్ఞాపకార్థం,వారి కుమారుడు బొర్ర సవాదేవ్ ముదిరాజ్ రూ.3 లక్షలు విరాళం ఆలయ నిర్వాహకులకు అందచేశారు.ఈ సందర్భంగా సవాదేవ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. శ్రీ పోచమ్మతల్లి అమ్మవారి కృప కటాక్షాలు ఎల్లవేళలా తమపై ఉండాలని అమ్మ వారు కరుణతో సకాలంలో వర్షాలు కురిపించాలని,పాడిపంటలతో రాష్ట్రం తులతూగాలని,ప్రజలను చల్లంగా చూడాలని వేడుకుంటున్నామని తెలిపారు.

## ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి విద్య ఒకటే మార్గం....

**మెదక్ జిల్లా విద్యాధికారి రాధా కిషన్.....**





**శివంపేట,జూలై08(సూర్య రేఖ)** శివంపేట మండలంలోని పెద్ద గొట్టిముక్కల ఉన్నత పాఠశాలలో విద్యార్థుల-తల్లిదండ్రుల సమావేశంలో జిల్లా విద్యాధికారి రాధా కిషన్,మండల విద్యాధికారి బుచ్చయ్య నాయక్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ. విద్యార్థులకు క్రమం తప్పకుండా బడికి పంపించాలని ప్రభుత్వం నిర్దేశించిన ఆశయాలను నెరవేర్చడానికి ఇప్పటినుంచి విద్యార్థులు కష్టపడాలని ప్రభుత్వ పాఠశాలలో మంచి విద్య లభిస్తుందని,ప్రభుత్వ ఉపాధ్యాయులను గ్రామస్తులు వినియోగించుకొని విద్యాపరంగా అభివృద్ధి చెందాలని తెలియజేశారు.అదేవిధంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఉపాధ్యాయులకు కృషి చేస్తున్నారని,ప్రైవేటు పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ఉన్నారని,ప్రైవేట్ పాఠశాలల మోజులో పడి ఆర్థికంగా నష్టపోవద్దని తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్,ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నేటి దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

**ఐఎన్టీయూసీ పట్టణ అధ్యక్షులు వల్లకొండ రంజిత్ గౌడ్**



**మందమర్రి,జూలై08(సూర్య రేఖ)** ప్రాణత్యాగాలు,పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను కుదించి కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ నల్ల చట్టాలుగా మార్పు చేయడాన్ని నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలు,ప్రాంతీయ కార్మిక సంఘాల జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు సంఘటిత,అసంఘటిత కార్మికులందరూ పాల్గొని నేటి సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఐఎన్టీయూసీ మందమర్రి పట్టణ అధ్యక్షులు వల్లకొండ రంజిత్ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ. ఐఎన్టీయుసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి సంజీవరెడ్డి,ఐఎన్టీయూసీ జాతీయ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రాంశెట్టి నరేందర్ ల ఆధ్వర్యంలో సమ్మెను విజయవంతం చేసేందుకు ఐఎన్టీయుసీ ముందుండి పోరాడుతుందని స్పష్టం చేశారు.గత పదేళ్లుగా వార్షిక కార్మిక సమావేశాలు పెట్టకుండా కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వం మోడీ నాయకత్వంలో ఆకాశంలో నడిచే విమానాలను సముద్రాలపై నడిచే నౌకలను,భూమిపై నడిచే రైళ్లను,భూగర్భ గనులను,ఎల్ఐసిని చివరికి అంతరిక్షాన్ని సైతం ప్రైవేటీకరణ చేసి ఆదానీ అంబానీలకు ఈ దేశ సంపదను శ్రామికశక్తిని దోచిపెట్టడానికి కేంద్రప్రభుత్వం కుట్ర చేస్తుందని అందులో భాగంగానే 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చి కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా చేయడం కనీస వేతన చట్టాన్ని నీరుగార్చడమేనని అన్నారు.పనిగంటలను పెంచడం పిఎఫ్ ను కుదించడం,పని ప్రదేశాల్లో రక్షణ లేకుండా చేయడం తదితర అంశాలను జోడించి రూపొందించిన ఈ చట్టాల వలన కార్మిక సంఘాలు నిర్వీర్యమవ్వడమే కాకుండా సమ్మె చేసే హక్కును కూడా కార్మికులు కోల్పోతారని,దీంతో కార్మికుల జీవితాలు దుర్భల్యమవుతాయని బుధవారం జరిగే సమ్మెను సంఘటితంగా అందరం పాల్గొని కార్మిక శక్తిని ఐక్యతను చూపాలని ఐఎన్టియూసి పట్టణ అధ్యక్షులు రంజిత్ గౌడ్ కోరారు.

# యువ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పిల్లుట్ల గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు



**శివంపేట,జూలై08(సూర్య రేఖ)**మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని పిల్లుట్ల గ్రామంలోని ప్రజల చిరకాల ఆకాంక్ష జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ప్రహరీ గోడ కొన్ని దశాబ్దాలుగా ఎంతోమంది నాయకులు మాటలు చెబుతూ మాటలకి పరిమితమై ప్రహరీ గోడ మాత్రం నిర్మించ లేకపోయారు.దీనిపై ఎంతో శ్రద్ధ తీసుకొని 2025 జనవరి 26 తేదీన పిల్లుట్ల గ్రామంలోని ప్రజలకు మరియు విద్యార్థినీ విద్యార్థులకు చిరకాల కోరిక అయిన ప్రహరీ గోడ మంజూరు చేయించి పనులు అయ్యేలా చేస్తామని పిల్లుట్ల యువ నాయకులు బొమ్మిడాల శంకర్, బుర్ర మురళి గౌడ్ లు మాట ఇచ్చారు.ఈ సందర్భంగా యువ నాయకుడు బొమ్మిడాల శంకర్ మాట్లాడుతూ..విద్యార్థుల భవిష్యత్తుకు ఏదో చేయాలని పరితపించే యువ నాయకులు నాతో ఉండడం,విద్యార్థుల అభివృద్ధి దేశాభివృద్ధి అని ఒక దృఢ సంకల్పంతో ముందుకు సాగుతూ విద్యార్థుల కనీస అవసరాలను తీర్చాలని సదుద్దేశంతో మా కోరిక మేరకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కోసం 5 నెలల్లోనే ప్రహరీ గోడ కోసం రూ.30 లక్షలు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక నిధుల నుండి సాంక్షన్ చేయడం జరిగిందని తెలిపారు.దీనికోసం కృషి చేసిన టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి నర్సాపూర్ ఇన్చార్జ్ ఆవుల రాజి రెడ్డి,డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,మండల సీనియర్ నాయకులు నవీన్ గుప్తా,వారికి పిల్లుట్ల గ్రామ తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఇందులో భాగంగానే మొదటిగా రూ.10 లక్షల రూపాయల ప్రొసీడింగ్ రావడం జరిగిందని జరుగుతున్నటువంటి పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొమ్మిడాల శంకర్,బుర్ర మురళి గౌడ్,ఆంజనేయులు గౌడ్ సంద్ర సుదర్శన్,మహమ్మద్ వాహిద్,దాసరి ఎల్లయ్య మంగళి బిక్షపతి,పెద్దపులి సతీష్,కమ్మరి వినయ్,మస్కూరి కన్నయ్య శివశంకర్,సంద్ర విష వినయ్ గౌడ్,గ్రామపెద్దలు,గ్రామ యువకులు ఉన్నారు.

# కేసీఆర్ తెలంగాణ సూర్యుడు..

## కేసీఆర్,కేటీఆర్ లను విమర్శించే స్థాయి నీకు లేదు..

## అద్దంకి దయాకర్ పై మండిపడ్డ గున్నాల రంగారెడ్డి...



**నాంపల్లి,జూలై08(సూర్యరేఖ)**తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్,మాజీ మంత్రి కేటీఆర్ లను ఉద్దేశించి కాంగ్రెస్ నాయకుడు అద్దంకి దయాకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని కార్వాన్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు గున్నాల రంగారెడ్డి స్థానిక గుడిమల్కాపూర్ డివిజన్ లో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గున్నాల రంగా రెడ్డి మాట్లాడుతూ..కేసీఆర్ ఫ్యామిలీని తిట్టి పెద్ద నాయకుడు అయిపోవాలి అనుకుంటున్నావా,తెలంగాణ తెచ్చినందుకు కేసీఆర్ ను జైల్లో పెడతారా అని నిలదీశారు. తెలంగాణను అభివృద్ధిలో అగ్రగామిగా నిల్పినందుకు జైల్లో పెడతారా అని మండిపడ్డారు. కేసీఆర్,కేటీఆర్,కవిత కాలిగోటికి కూడా అద్దంకి దయాకర్ సరిపోడన్నారు.కేసీఆర్ తెలంగాణ సూర్యుడని,ఆయనతో పెట్టుకుంటే పుట్టగతులు ఉండవన్నారు.ప్రాణాలను సైతం లెక్క చేయకుండా చావు నోట్లో తల పెట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అని కొనియాడారు.తండ్రి వయసున్న కేసీఆర్ పై,కేటీఆర్,హరీష్ రావులపై చేసిన వ్యక్తిగత దూషణలు దిగజారుడు స్థాయిని సూచిస్తున్నాయన్నారు. 71 ఏండ్లున్న కేసీఆర్ ముసలివాడు అయితే 74 ఏండ్లు ఉన్న మోదీని ఏమనాలో చెప్పాలని ప్రశ్నించారు.ఇరిగేషన్ పై కనీస అవగాహన లేకుండా మాటలు మాట్లాడడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు.కేసీఆర్,కేటీఆర్ పై అన్న మాటలు వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి,రాష్టాన్ని ఐటీ రంగంలో ఎంతో అభివృద్ధి చేసిన మహా నాయకుడు కేటీఆర్ అని అన్నారు.తెలంగాణ ఉద్యమంలో అద్దంకి దయాకర్ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు.మరోసారి కెసిఆర్,కేటీఆర్ లపైన అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకొనే ప్రసక్తే లేదని గున్నాల రంగారెడ్డి హెచ్చరించారు.

## ఏపీఓ మృతి పట్ల ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది సంతాపం



**మందమర్రి,జూలై08(సూర్య రేఖ)** జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన ఉపాధి హామీ పథకం ఏపీఓ కమ్మగాని శ్రీనివాస్ (48) అకాల మృతి పట్ల ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది విచారం వ్యక్తం చేస్తూ ప్రగాఢ సంతాపం తెలిపారు.మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంతాప సభకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ రాజేశ్వర్,ఏపీఓ రజియా సుల్తానాలు పాల్గొని ఏపీవో శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.దేవరుప్పుల మండలంలో ఉపాధి హామీ ఏపీవోగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ పని ఒత్తిడితో పాటు మూడు నెలలుగా జీతం రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో ఉపాధి హామీ ఏపిఓ గుండె పోటుతో మృతిచెందాడని మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఈసీ మధు టిఏలు రాజమల్లు,కుమార్,కంప్యూటర్ ఆపరేటర్ శ్రీలత ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా గౌరవాధ్యక్షులు ఈద లింగయ్య ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## జీవో 282 వెంటనే రద్దు చేయాలని జీవో కాపీలు దగ్ధం చేసిన సీఐటీయూ



**ఉప్పల్,జూలై08(సూర్య రేఖ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 8 గంటల పని దినాన్ని తొలగించి పది గంటల పని విధానాన్ని అమలు చేయాలంటూ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 282ను తక్షణమే రద్దు చేయాలని ఉప్పల్ సిఐటియు నాయకులు జే వెంకన్న,ఊర్మిళ ప్రభుత్వాన్ని డిమాండ్ డిమాండ్ చేశారు.జీవో నెంబర్ 282 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉప్పల్ లో మంగళవారం జీవో కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కార్మికులు అనేక పోరాటాలు చికాగో అమెరికా వీరుల త్యాగాల ఫలితంగా ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు.అమరవీరుల సాక్షిగా 10 గంటల పని దినాన్ని తగ్గించేంతవరకు సిఐటియు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తుందని రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆంజనేయులు వెంకటేష్ మురళీమోహన్ ఎండి.మస్తాన్ దశరథ్ రాజు బీరయ్య ఆండాలు నాగమణి రేష్మ పద్మ,విమల,వర్మ,మౌలానా తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీలో పారిశుద్ధంపై అవగాహన



**మందమర్రి,జులై08(సూర్య రేఖ)** వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులైన మలేరియా,డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందస్తుగా నివారించేందుకు మండలంలోని పొన్నారం గ్రామపంచాయతీలో డ్రైడే కార్యక్రమాన్ని చేపట్టారు.పంచాయతీ కార్యదర్శి హరీష్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి ఆరోగ్యకరమైన వాతావరాన్ని సృష్టించేందుకు డ్రైడే నిర్వహణలో భాగంగా గ్రామంలోనీ ప్రజలకు మురుగునీటి కాలువలు,పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు.ఇంటి పరిసరాల్లో గుంటలు తొట్టెలు కొబ్బరిబోండం,పాత టైర్లు,తదితరాల్లో నీటి నిలువ లేకుండా చూసేలా ప్రజల్లో చైతన్యం కల్పించారు.ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఈద లింగయ్య,సురిమిళ్ళ రామచందర్,వేల్పుల శ్రీనివాస్,బొజ్జ రాములు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివి





## - మల్లేశం గౌడ్...

**కొల్చారం,జులై08(సూర్య రేఖ):** కొల్చారం మండలం చిన్న ఘనాపూర్ గ్రామంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి,ప్రజానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేశం గౌడ్,చిన్న గణపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్,మాజీ ఎంపిటిసి లక్ష్మీపతి మధుసూదన్ రెడ్డి,ఆగం గౌడ్ నర్సింలు వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ. వైఎస్సార్ నేడు లేకపోయినా,ప్రజల హృదయాల్లో సజీవంగా ఉన్న నేత సామాన్య ప్రజల కోసం నిత్యం పోరాడిన గొప్ప నాయకుడు ఆయన ఆశయాలే మనకు మార్గదర్శకాలు ఆయన అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభించారని 108 అంబులెన్స్ ఉచిత కరెంటుపై తొలి సంతకం చేసిన మహానాయకుడు రాజశేఖర్ రెడ్డి అని గుర్తు చేశారు. అటువంటి మహా నాయకుని మరువలేక పోతున్నామని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తు చేసుకున్నారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దాం

**ఐఎన్ టియుసి బెల్లంపల్లి అధ్యక్షులు మాధరి శ్రీధర్**



**బెల్లంపల్లి,జులై08(సూర్య రేఖ)** ఎంతో మంది ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్నా కార్మిక చట్టాలను కాలరాసే విధంగా కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం నూతనంగా తీసుకువస్తున్న కార్మిక వ్యతిరేక చట్టలకు నిరసనగా ఈనెల తొమ్మిదో తారీఖున జాతీయ కార్మిక సంఘాలు,ప్రాంతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు చేపట్టిన సమ్మెను సంగటిత అసంగటిత కార్మికులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని ఐఎన్ టియుసి బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు మాధరి శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవరెడ్డి ఐఎన్టీయూసీ జాతీయ కార్యదర్శి,తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్ మంచిరియాల్ జిల్లా అధ్యక్షులు రాంశెట్టి నరేందర్ సూచన మేరకు వారి ఆదేశానుసారం సమ్మెను విజయవంతం చేయడానికి ఐఎన్టియుసి ముందుండి పోరాడుతున్నదని,కేంద్ర ప్రభుత్వం మోడీ నాయకత్వంలో ఆకాశంలో నడిచే విమానాలను సముద్రాల పై నడిచే నౌకలను భూమిపై నడిచే రైళ్లను భూగర్భ గనులను ఎల్ఐసిని చివరికి అంతరిక్షాన్ని సైతం ప్రైవేటికరణ చేసి ఆదానీ అంబానీలకు ఈ దేశ సంపదను శ్రామికశక్తిని దోచిపెట్టడానికి కుట్ర చేస్తున్నదని అందులో భాగంగానే 29 కార్మిక చట్టాలను నాలుగు కోడలుగా మార్చి కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా చేయడం కనీస వేతన చట్టాన్ని నీరుగార్చుడం పనిగంటలను పెంచడం పిఎఫ్ ను కుజించడం పని ప్రదేశాల్లో రక్షణ లేకుండా చేయడం తదితర అంశాలను జోడించి తయారుచేసిన ఈ చట్టాల వలన కార్మిక సంఘాలు నిర్వీర్యమవ్వడమే కాకుండా సమ్మె చేసే హక్కును కూడా కార్మికులు కోల్పోతారని దానివలన కార్మికుల జీవితాలు దుర్భల్యమవుతాయని,అందుకే ఈ నెల 9న జరిగే సమ్మెను ఐక్యమత్యంతో అందరం పాల్గొని కార్మిక శక్తిని చూపాలని కోరారు.

# కామారెడ్డి జిల్లాలో ప్రవేట్ విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా వసూళ్లు




**కామారెడ్డి,జూలై08(సూర్య రేఖ)** కామారెడ్డి జిల్లాలో ప్రవేట్ విద్యాసంస్థల దోపిడీ ఎక్కువైంది కనీస వసతులు క్రీడా మైదానాలు కరువు విద్యార్థుల తల్లిదండ్రుల జేబుకు చిల్లు విద్యాశాఖ అధికారులు దృష్టి సారించకపోవడంతో అడ్డగోలుగా ఫీజులు పెంచుతూ విద్యార్థుల తల్లిదండ్రుల జేబులు చిల్లులు పాడేలా చేస్తున్నారు. విద్యను వ్యాపారంగా మార్చిన ప్రైవేట్ విద్యాసంస్థలు ఇష్టానుసారంగా ఫీజులను వసూలు చేస్తున్నారు. ఫీజులకు తోడు పుస్తకాలు నోటుబుక్కులు అదనంగా దోపిడీ చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన పాఠ్య పుస్తకాలే ఉంటాయి. ప్రైవేటు స్కూళ్లలో మాత్రం వారు సొంతగా తయారు చేసిన పుస్తకాలను అమ్ముతున్నారు. నోటు పుస్తకాలపై ఆయా స్కూల్ ల పేర్లు ముద్రిస్తూ బహిరంగంగానే ఎక్కువ ధరకు విక్రయిస్తున్నారు. ఇంత జరుగుతు న్న విద్యాశాఖ అధికారులు కనీసం అటువైపు చూడడం లేదు. ప్రైవేటు విద్యాసంస్థల్లో విచ్చలవిడి గా ఫీజులు వసూలు చేయడమే కాకుండా అన్ని పాఠశాలలోనే కొనుగోలు చేయాలని యజమాన్యా లు విద్యార్థుల తల్లిదండ్రులను డిమాండ్ చేస్తున్నారు. ఆయా విద్యాసంస్థల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తూ బహిరంగంగానే 20% ఎక్కువ ధరకు యూనిఫామ్ పుస్తకాలు నోట్ బుక్కులు రూ. 4 వేల నుంచి రూ. 8 వేల వరకు పుస్తకాల కొనుగోలకే ఖర్చు అవుతుండగా యూనిఫామ్ టై బెల్ట్ షూకు రూ. 8 వేల ఖర్చు అవుతుంది. ఇలా ప్రైవేటు విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా బహిరంగం గానే అదనపు దోపిడీ చేస్తున్న విద్యాశాఖ అధికారులు కళ్లకు కనిపించడం లేదా అని తల్లిదండ్రులు మండిపడుతున్నారు. జిల్లాలో కొన్ని పాఠశాలలు ఫైర్ సేఫ్టీ ప్లేగ్రౌండ్స్ ఇతర వసతులు ఏమి ఉండకుండా పాఠశాలలో నడిపిస్తున్నారు. కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు అయితే అనుమతు లు తీసుకోకుండానే అడ్మిషన్లు చేస్తున్నారు.

**అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు తప్పవు- డిఈఓ రాజు**

కామారెడ్డి ప్రైవేటు పాఠశాలలు నిబంధనల ప్రకారమే ఫీజులు వసూలు చేయాలి. ఇష్టరీతిన ఫీజులు వసూలు చేస్తే చర్యలు తప్పవు. పాఠశాలలో పుస్తకాలు యూనిఫామ్,టై,బెల్టులు అమ్మడం నిషేధం ఇప్పటికే పలుమార్లు ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలకు సూచనలు చేశాం. కొన్ని అనుమతులు లేని పాఠశాలలను గురించి సైతం పత్రిక ముఖంగా తెలియజేశాం. విద్యార్థుల తల్లిదండ్రులు ఎవరైనా లిఖితపూర్వక ఫిర్యాదు చేసి విచారణ జరిపించి చర్యలు తీసుకుంటాం.

## రేషన్ బియ్యం 86 శాతం మందికి పంపిణీ..



**శివంపేట,జూన్08(సూర్య రేఖ)** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం మెదక్ జిల్లాలో మూడు నెలలకు సంబంధించి బియ్యం పంపిణీ 86 శాతం మంది రేషన్ దారులు తీసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా 521 రేషన్ దుకాణాలు ఉన్నాయి. మొత్తం 2,16, 716 కార్డులు ఉండగా,1,86,578 మంది బియ్యం తీసుకున్నారని డిఎస్ఓ నిత్యానందం తెలిపారు. జూన్,జులై,ఆగస్టు సంబంధించిన బియ్యం జూన్ 1 నుంచి 30 వరకు పంపిణీ చేశారు. మళ్లీ సెప్టెంబర్లో పంపిణీ చేయనున్నారు.

## సమస్యలు పరిష్కరిస్తా

**ఎమ్మెల్యే కేవీఆర్**



**కామారెడ్డి,జూలై08(సూర్య రేఖ)** కామారెడ్డి నియోజకవర్గంలో గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని కామారెడ్డి శాసనసభ్యులు క టిపల్లి వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కామారెడ్డి నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన గ్రామ నాయకులు ఎమ్మెల్యేనో కలిసి గ్రామంలో నెలకొన్న సమస్యలను వివరించారు. పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని గ్రామస్తులు కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి తెలిపారు.


## ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకుందాం..!

**జూలై 9న జరిగే అఖిల భారత సమ్మె ను విజయవంతం చేద్దాం**
**సింగరేణి యాజమాన్యం, యాజమాన్యానికి వంత పాడుతున్న విచ్ఛిన్నకర శక్తుల నుండి అప్రమత్తంగా ఉండి సమ్మె విజయవంతానికి కార్మిక వర్గం కృషి చేయండి**




**బెల్లంపల్లి,జులై08(సూర్య రేఖ)** ఎంసిపిఐయు పార్టీ జిల్లాసహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ పిలుపు,నాలుగు లేబర్ కోడుల రద్దు,ప్రభుత్వ రంగ పరిశ్రమల రక్షణకై దేశ వ్యాప్తంగా జూలై 9న జరిగే అఖిల భారత సమ్మె విజయవంతంను చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం పని గంటలు పెంచుతూ తీసుకొచ్చిన 282,జీవోను రద్దు చేయాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు,సమ్మెలో సంఘటిత అసంఘటిత కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలి. కార్మిక చట్టాల రద్దు,ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ. కనీస వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత,ఉపాధి హక్కుల సాధనకై దేశ రక్షణకై,జరుగుతున్న సార్వత్రిక సమ్మె అన్నారు. మోడీ ప్రభుత్వం బొగ్గు బ్లాకుల ప్రవేటి కరణ నిలిపివేయాలని,బొగ్గు ఆధారిత పరిశ్రమలను నెలకొల్పాలని,ఉపాధి అవకాశాలను కల్పించాలని,8 గంటల పని దినాన్ని పరిరక్షించాలని,కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని తదితర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులు జులై 9 న జరిగే సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.

## మంచిర్యాల జిల్లాలో ముగ్గురు సీఐల బదిలీ



**బెల్లంపల్లి,జూలై08(సూర్య రేఖ)** మంచిర్యాల జిల్లాలో ముగ్గురు సీఐలను బదిలీ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ ఎన్. దేవయ్యను తాండూరు సర్కిల్కు బదిలీ చేశారు. ప్రస్తుతం తాండూరు సీఐగా విధులు నిర్వహిస్తున్న కన్నం కుమారస్వామికి ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మధిర సర్కిల్ కేటాయించారు. బెల్లంపల్లి రూరల్ సీఐగా పనిచేస్తున్న అఫ్జలుద్దీనను మల్టీజోన్ వన్1లో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.

# రామాయంపేట స్టేడియం నిధులు ఏమయ్యాయి..?

50 లక్షల పనులు జరిగాక ఎలా వెనక్కి వెళ్ళింది,,,,,
నేటి అధికార నాయకులకు టిఆర్ఎస్ ఎమ్మెల్యేకు తెలియకపోవడం విచిత్రం,,,,,
స్టేడియం అడిగితే ఆటలతో పని లేదు అంటున్నారు,,,,,
ముఖ్యమంత్రి క్రీడా పాలసీ ఏక్కడ అవసరం లేదా,,,,,,
క్రీడలపై నాయకులఅర్థాలే వేరుగా ఉన్నాయి,,,
స్టేడియం స్థలం గురించి అడిగితే ఇంటిగ్రేటెడ్ వద్దంటారా అంటున్నారు,,,
8 సంవత్సరాల క్రితం నిధులతో పాటు స్థలం ఏర్పాటయింది,,,,
నిధులు వెనుకకి పోవడానికి కారణం ఎవరు తెలవాలి అంటున్న క్రీడా సంఘాలు,,,,,
ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు స్థలం పోయినా కొత్త స్థలంలో నిధులు తెచ్చి నిర్మించాలి,,,
అపవాదులు వేసి క్రీడలపై చిన్న చూపు తగదు,,,,
స్థానిక అధికార నాయకులు స్టేడియం ఎమ్మెల్యే క్రీడల మంత్రికి తెల్వాలి,,,,,



**రామయంపేట్,జూలై08(సూర్య న్యూస్)** రామాయంపేట పట్టణంతో పాటు మెదక్ నర్సాపూర్ గత ఎనిమిది సంవత్సరాల క్రితమే రెండు కోట్ల 62 లక్షల నిధులతో మినీ స్టేడియం నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి.మెదక్ ఇందిరా గాంధీ నిర్మించి దానినీ రాష్ట్రస్థాయి క్రీడలకు జాతీయ స్థాయి అనుకూలంగా క్రీడలకు నాయకులు కృషి చేశారు.రామాయంపేట పట్టణంలో నేటి ఐదు ఎకరాల చదును చేసి స్టేడియం నిర్మించడానికి పనులు కూడా మొదలుపెట్టారు. ఇందుకోసం గుట్టగా ఉన్న ఈ ప్రాంతాన్ని జెసిపి లతో మట్టిని తొవ్వడం ప్రారంభించి రూ.50 లక్షల కాంట్రాక్టర్ కు సహకరించకపోవడంతో సదర్ కాంట్రాక్టర్ పనిని వదిలేసి నా డబ్బులు నాకు ఇవ్వండి అని ఇచ్చిన కాడికి తీసుకొని వెళ్ళిపోయాడు.ఆరు సంవత్సరాలుగా ఆ స్థలం స్టేడియం స్థలంగా నిలిచిపోవడం ఎన్నోసార్లు క్రీడల సంఘ తరపున వార్తలు ఎమ్మెల్యే నాయకులు వచ్చినప్పుడు కూడా ప్రస్తావించడం జరిగింది.గత ఎమ్మెల్యేపనులు కొనసాగిద్దామని చెప్పడం పోవడం కూడా జరిగింది.ప్రభుత్వం మారిన తర్వాత ఎమ్మెల్యేకు స్థానిక నాయకులకు కూడా విజ్ఞాపన పత్రాలు కానీ ఏమాత్రం సమాధానం రాకపోవడంతో ఎప్పటికైనా అయితుందని ఆశతో ఉన్న క్రీడా సంఘాలకు ఐదు ఎకరాల భూమిని ఇంటిగ్రేటెడ్ ఇవ్వడం జరిగింది.మంచి పరిణామమే ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం స్టేడియం స్థలం త్యాగం అయినా పర్వాలేదు.కనీసం నిధులు ఉన్నాయా లేవా అని మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డిని ప్రశ్నించగా నిధులు స్టేడియం వెనుకకు వెళ్ళిపోయింది అని తెలిపారు.సరే మరునాడు ఇదే విషయం అధికార నాయకులను అడగగా నిధులు వచ్చినయా లేవా తెలవదు హాయంలో వెనక్కి వెళ్లాలని తెలిపారు.ఇదంతా కూడా రెండు పార్టీల నాయకులకు క్రీడలపై చిత్తశుద్ధిగాని అంకితభావం లేదని తెలుస్తున్నది. రూ.రెండు కోట్ల 62 లక్షల రూపాయలు మంజూరై వాపస్ పోవడం శోచనీయమైన విషయమని క్రీడా సంఘాల ఆరోపిస్తున్నాయి ప్రభుత్వము ప్రకటిస్తేనే నిధులు అధికారికంగా ప్రకటించబడతాయి.రూ.50 లక్షల రూపాయలు స్టేడియం పనులు ఎలా కొనసాగాయి.ఈ రూపాయలు ఎక్కడి నుండి కాంట్రాక్టర్కు అందజేశారు.ఎవరి ఇంటి నుండి ఇచ్చేవి కావు కదా స్టేడియం ఇవ్వాల్సి ఉంటుంది.నిధులు మంజూరు కానిది టెండర్ కాంట్రాక్టర్ ఎలా పనులు చేస్తాడు.నిర్లక్ష్య వైఖరితో నాయకులు ఆడుతున్న నాటకమని ఏది ఏమైనా రామాయంపేటలో క్రీడలు ముందుకు పోవద్దని స్టేడియం ఊసేతితే ఆ స్థలం ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు ఇచ్చాం.కాబట్టి అన్న అడిగితే వారిపై పాఠశాల వద్దంటున్నారు.అన్న అపవాది వేస్తున్నారు కూడా వీళ్లకు చిత్తశుద్ధి ఉంటే వేరే స్థలంలో వెంటనే వచ్చిన నిధులు వాడి స్టేడియం నిర్మించాలని క్రీడా సంఘాలు కోరుతున్నాయి. కాకపోతే ఎమ్మెల్యే తో పాటు క్రీడల మంత్రి ముఖ్యమంత్రి దృష్టికి నూతన స్టేడియం నిర్మించాలని క్రీడల సంఘాలు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాయి.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం చేసిన సంఘ సేవకుడు పుట్టి సందీప్



**రామాయంపేట,జూలై08(సూర్య రేఖ)** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో విషాదఛాయలు నెలకొన్నాయి.స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.సోమవారం రాత్రి పరుపుగళ్ళ చాకలి నర్సింలు అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకున్న స్థానికులు కుటుంబ సభ్యులు హుటాహుటిన దగ్గరలో ఉన్న ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగింది. అప్పటికే అతని ఆరోగ్యం తీవ్ర రక్తపోటు వల్ల ఆరోగ్యం క్షీణించడం జరిగి నరసింహులు హఠత్మరణం చెందాడు.దాంతో ఆరవ వార్డులో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.పరుపుగళ్ళ నరసింహులు భార్య ఒక సంవత్సరం కుమారుడు ఉన్నాడు.వారి కుటుంబం దీన పరిస్థితి చూసిన కాలనీ వాసులు కంటతడి పెట్టుకున్నారు.ఈ విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకుడు పుట్టి సందీప్ వారి యొక్క కుటుంబాన్ని పరామర్శించి బాధిత నిరుపేద కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా రూ.5 వేల రూపాయలు,అలాగే 50 మందికి వారికి కుటుంబ సభ్యులకు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మ్యాథరి కిషన్, పరుపుగళ్ళ రాజయ్య,కోనాపురం మల్లేశం,పరుపుగళ్ళ రాము ఆగమయ్య కోనపురం స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం చేసిన డా.మోహన్ నాయక్..



**రామాయంపేట,జూలై08(సూర్య రేఖ)** రామాయంపేట మున్సిపాలీటీ పరిధిలోనీ 2వ వార్డుకు చెందిన కోటి సత్యనారాయణ ఇటీవల అనారోగ్య సమస్యతో ఆకస్మికంగా మరణించాడు.వారి కుటుంబ పరిస్థితిని గమనించిన లీలా గ్రూప్ సభ్యులు సురేష్ నాయక్,ఈ సమాచారాన్ని లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన అయన మంగళవారం బాధితుల ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి 25 కేజీల బియ్యం రూ.5 వేల ఆర్థికసాయాన్ని అందించారు.వార్డు ప్రజలు మాట్లాడుతూ..ఇలాంటి పేద కుటుంబాలకు మీరు అందించే సాయం చాలా గొప్పది మా ఇంటికి వచ్చి సాయం అందిస్తున్నారు.మీరు అందించే ఈ సాయం ఆ కుటుంబాలకు ఎంతగానో మెలవుతుందని పలువురు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ మాజీ అధ్యక్షుడు భాను ప్రసాద్,మాజీ వార్డు మెంబర్ సౌమ్య సుకుమార్,రాయల్ గట్టు వినోద్ బాబాగౌడ్ రమేష్ యువకులు లీలా గ్రూప్ సభ్యులు బాలకృష్ణ తారాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుడిపై కనికరించని ప్రభుత్వాలు

### అర్హుడికి దక్కని పింఛన్,డబల్ బెడ్ రూమ్

**మందమర్రి,జూలై08(సూర్య రేఖ)** మందమర్రి పట్టణంలోని మూడవ జోన్ లో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన మేకల శ్రీనివాస్ కు మాత్రం ప్రభుత్వాలు మారిన అతని దశ దిశా మారటం లేదు.ప్రభుత్వ ఫలాలు దక్కకపోవటంతో దయనీయ పరిస్థితుల్లో కాలాన్ని వెళ్లదీసుకుంటున్నాడు.గతంలో శ్రీనివాస్ కాలు ఇన్ఫెక్షన్ కావడంతో గాంధీ ఆసుపత్రిలో తన కాలుని తీసివేయడం జరిగింది.తన భార్య కరోనా సమయంలో 2020 సంవత్సరంలో చనిపోవడం జరిగింది.దంపతుల ఇద్దరికీ పాప బాబు జన్మించగా భార్య మరణాంతరం రమేష్,ఆర్థికంగా పిల్లలని పోషించే శక్తి లేక తన భార్య వాళ్ళ తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది.తను ఒక్కడే మందమర్రి మూడవ జోన్ లో అద్దెకు ఉంటూ ఆర్థికంగా సహాయంగా వచ్చినటువంటి డబ్బులతో జీవనాన్ని కొనసాగిస్తున్నాడు.రమేష్ కు ప్రభుత్వం చేపట్టిన పథకాలలో పింఛన్,డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాకపోవడం బాధాకరమని అక్కడి ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధంగా ఆదుకుంటుందో చూడాలి.



## ఎంపీ రఘునందన్ రావును పరామర్శించిన బిజెపి నాయకులు..



**రామాయంపేట,జూలై08(సూర్య రేఖ)** తెలంగాణ ఫైర్ బ్రాండ్ మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావుకు ఇటీవల కుడికాలుకు శస్త్ర చికిత్స జరిగినందున మంగళవారం మెదక్ జిల్లా రామాయంపేట పట్టణ భారతీయ జనతా పార్టీ నాయకులు హైదరాబాదులోని అయన నివాసం లో అయనను పరామర్శించి కలవడం జరిగిందన్నారు.ఆయన త్వరగా ఆరోగ్యంగా కోలుకొవాలని ఆ భగవంతునికి మొక్కుకున్నామని అన్నారు. ఆయనను కలిసిన వారిలో రామాయంపేట బిజెపి పట్టణ అధ్యక్షులు అవినాష్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు వెలుముల సిద్ధరాములు,సుభాష్ చంద్ర గౌడ్ పెట్రోల్ పంపు బాలరాజ్,బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు తీగల శ్రీనివాస్ గౌడ్,టెలికం బోర్డు మెంబర్ ఆకుల రమేష్ తదితరులు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యేపై అభిమానం చాటుకున్న నాయకుడు



**మందమర్రి,జులై08(సూర్య రేఖ)** మాజీ ఎమ్మెల్యేపై గుండెల నిండా తనకున్న ఎనలేని అభిమానాన్ని చాటుతూ మొక్కుబడి తీర్చుకున్నాడు ఓ నాయకుడు.మాజీ ప్రభుత్వ విప్,నల్లాల ఓదెలు పూర్తి ఆరోగ్యంతో స్వస్థలమైన మందమర్రికి చేరడంతో ఆయన అభిమాని కాంగ్రెస్ నాయకులు వేటూరు సత్యనారాయణ పట్టణంలోని కోరేగట్టు హనుమాన్ ఆలయంలో మంగళవారం తన మొక్కుబడి తీర్చుకున్నారు.నల్లాల ఓదెలు ఇటీవల అనారోగ్యంతో చాలా రోజులుగా హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందగా,ఆయన పూర్తిగా కోలుకొని ఆరోగ్యంగా స్వగృహానికి చేరుకోవడంతో మండలంలోని అందుగులపేట గ్రామంలోని కోరెగట్టు అంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడి తీర్చుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..మనసారా మొక్కుకున్న మొక్కుబడి తీర్చుకోవడం భక్తికి నిదర్శనమని, ఆయన పట్ల ఉన్న అభిమానం అలాంటిదని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు నారా లింగన్న,గజ్జెల్లి లక్ష్మణ్,బండారి సత్యనారాయణ,వాసాల శంకర్ సంగి సంతోష్,ఎం నరసయ్య,వేల్పుల రవి,ఆవునూరి పోశం,తుంగపిండి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఓబిసి వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్

కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం ఓబీసీ వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్



**బెల్లంపల్లి,జూలై08(సూర్య రేఖ)** టిపిసిసిఓబిసి స్టేట్ వైస్ చైర్మన్ 13వ వార్డు మాజీ కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్ కాల్ టెక్స్ ఏరియాలో సింగతి లింగయ్య ఇంటి దగ్గర నుండి రాజయ్య ఇంటి వరకు రూ.5 లక్షలతో ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామితో మాట్లాడి సీసీ రోడ్డు మంజూరు చేయించి కొబ్బరికాయ కొట్టి రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సలీం,ఇంతియాజ్,మహేష్,బిరుదు రవి దత్తాత్రేయులు రాంచందర్,లింగయ్య,మహేందర్,మహేశ్వర్ రెడ్డి పరమేశ్వర్ సాయి,ఎల్ఐసి రాజయ్య నరసయ్య కృష్ణమూర్తి శ్రీనాథ్ లక్ష్మయ్య,ఇలియాస్,ఉస్మాన్ ఖాన్,అమీర్ భాయ్,రాజు,13వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# బ్లాక్ డ్రెస్స్‌లో అందాలతో మతిపోగొడుతున్న సందీప ధార్..



## రవితేజ ఫ్యామిలీ నుంచి మరో హీరో.. ఫస్ట్ లుక్ అదిరిపోయింది

హీరో రవితేజ సోదరుడు, నటుడు రఘు కుమారుడు మాధవ్ హీరోగా నటిస్తున్న చిత్రానికి 'మారెమ్మ' అనే టైటిల్ ఖరారు చేశారు. మంచాల నాగరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో దీపా బాలు కథానాయిక. మోక్ష ఆర్ట్స్ బ్యానర్‌పై మయూర్ రెడ్డి బండారు నిర్మిస్తున్నారు. ఈ సినిమాకి 'మారెమ్మ' టైటిల్ ప్రకటించి, ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు మేకర్స్. "పవర్‌ఫుల్ రూరల్ గ్రామీణ యాక్షన్ డ్రామాగా రూపొందుతోన్న చిత్రం 'మారెమ్మ'. మాధవ్‌ను ఫెరోషియస్ రగ్డ్ లుక్‌లో ప్రజెంట్ చేస్తున్నారు నాగరాజ్. ఈ పాత్ర కోసం ఆయన పూర్తిగా మేకోవర్ అయ్యారు" అని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఉమేష్ విలాసాగరం, క్రియేటివ్ ప్రొడ్యూసర్: కుశాల్ రెడ్డి కందాలా, కెమెరా: ప్రశాంత్ అంకిరెడ్డి, సంగీతం: ప్రశాంత్ ఆర్ విహారి.

## జిమ్‌కి వెళ్లడం మానేశాను.. బరువు తగ్గుకుంటూ వచ్చానంటున్న విద్యా బాలన్



సాధారణంగా బరువు తగ్గేందుకు చాలా మంది జిమ్‌కి వెళుతుంటారు. అయితే జమ్‌కి వెళ్లడం మానేసిన దగ్గర నుండి బరువు తగ్గుతూ వచ్చిందట. ఓ ప్రముఖ హీరోయిన్. ఆమె మరెవరో కాదు బాలీవుడ్ అందాల నటి విద్యా బాలన్. ఆమె పద్మశ్రీ, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) జీవితం ఆధారంగా తెరకెక్కిన 'ఎన్టీఆర్ కథానాయకుడు' మరియు 'ఎన్టీఆర్ మహానాయకుడు' చిత్రాలో బసవతారకమ్మ పాత్రలో నటించి తెలుగు ప్రేక్షకులని ఎంతగానో అలరించింది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో విద్యా బాలన్ తన శరీర ఆకృతి గురించి మాట్లాడింది. కెరీర్ ఆరంభం నుంచి తాను అనేక విమర్శలు ఎదుర్కొందట. లావుగా ఉన్నావు, ఫిట్‌గా లేవు అనే విమర్శలు తీవ్రంగా ఎదుర్కొన్నట్టు చెప్పింది.ల అయితే వాటిని అధిగమించేందుకు కఠినమైన డైట్లు, జిమ్ సెషన్లు ప్రయత్నించిన, ఫలితం కనిపించలేదని పేర్కొంది.అయితే చివరికి చెన్నైకి చెందిన 'ఆమూర్ న్యూట్రిషన్ గ్రూప్' తో సంప్రదించగా, ఆమెకు బరువు సమస్య ఫాట్ వల్ల కాకుండా శరీరంలో ఏర్పడిన ఇన్‌ఫ్లమేషన్ వల్ల అని స్పష్టమైందట. వారి సూచనలతో ఏడాది పాటు ఎలాంటి వ్యాయామం లేకుండా కేవలం డైటింగ్ ద్వారా బరువు తగ్గానని విద్యా చెప్పింది. నేనెప్పుడూ లేనంత ఆరోగ్యంగా ఉన్నట్లు భావిస్తున్నాను అంటూ విద్యా బాలన్ చెప్పుకొచ్చింది. అయితే, తను పాటించిన పద్ధతి అందరికీ ఒకే ఫలితాన్ని ఇస్తుందని తాను చెప్పడం లేదని పేర్కొనడం కొసమెరుపు. 2003లో బెంగాలీ చిత్రం 'భలో థేకో' ద్వారా సినీరంగ ప్రవేశం చేసిన విద్యా బాలన్, 2005లో 'పరిణీతా' సినిమాతో హిందీ చిత్రరంగంలో అడుగుపెట్టింది. తర్వాతి కాలంలో ఆమె నటించిన 40కు పైగా చిత్రాలు మంచి విజయాలు సాధించాయి. 2024లో విడుదలైన హర్రర్ కామెడీ 'భూల్ భూలయ్యా 3' లో మంజులికా, మల్లికా అనే రెండు విభిన్న పాత్రలతో ప్రేక్షకుల్ని అలరించింది. విద్యా బాలన్ తన నటనతోనే కాదు, స్పష్టమైన అభిప్రాయాలతో, ఆత్మవిశ్వాసంతో కూడిన వ్యక్తిత్వంతోనూ అభిమానుల దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది. 46 ఏళ్ల విద్యా బాలన్ ఆరోగ్యంపై ఆమె తీసుకున్న చొరవ, బాడీ షేమింగ్‌కు ధీటుగా ఇచ్చిన సమాధానం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం.

## అల్లు అర్జున్ సినిమాలో విలన్‌గా హాలీవుడ్ నటుడు విల్ స్మిత్?



పుష్ప 2 ది రూల్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అల్లు అర్జున్ ఎలాంటి సినిమా చేస్తున్నాడా అని ఎదురుచూస్తున్న అభిమానులకు బన్నీ సూపర్ అప్‌డేట్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. తమిళ దర్శకుడు అట్లీతో తన నెక్స్ట్ ప్రాజెక్ట్ చేస్తున్నాడు అల్లు అర్జున్. ఈ సినిమాకు సన్ పిక్చర్స్ అధినేత కళానిధి మారన్ నిర్మిస్తుండగా.. అల్లు అర్జున్ 22వ సినిమాగా ఈ చిత్రం తెరకెక్కుతుంది. ఈ మూవీ షూటింగ్ దాదాపు అమెరికాలో జరుపుకోబోతుంది. ఈ సందర్భంగా ఇప్పటికే అల్లు అర్జున్‌తో పాటు దర్శకుడు అట్లీ చిత్రయూనిట్ మొత్తం అమెరికాకు చేరుకుంది. ఈ సినిమాలో దీపికా పదుకొనే కథానాయికగా నటిస్తుండగా.. విలన్ రోల్‌కి సంబంధించి ఆసక్తికర విషయం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో హాలీవుడ్ స్టార్ నటుడు విల్ స్మిత్‌ను విలన్‌గా తీసుకుబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఇదే నిజమైతే అల్లు అర్జున్ సినిమా పాన్ ఇండియా నుంచి ఇంటర్‌నేషనల్ వరకు వెళుతుంది. కాగా ఈ విషయంపై చిత్రబృందం నుంచి ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ మూడు విభిన్న పాత్రల్లో కనిపించనున్నారని సమాచారం.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,